# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 430 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, మంగళవారం.05.08.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## నేడు క్యాబినెట్ భేటీ 'కాళేశ్వరం'పై కీలక నిర్ణయం?



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 4

సీఎం రేవంత్ అధ్యక్షతన ఇవాళ మ.2 గంటలకు క్యాబినెట్ భేటీ జరగనుంది. 'కాళేశ్వరం' ప్రాజెక్టు నిర్మాణంపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్టుపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. అవకతవకలపై విచారణను ఏసీబీకి అప్పగించాలా? లేదా సిటు ఏర్పాటు చేయాలా? అనే అంశాలపై చర్చించి ఓ నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి కాళేశ్వరం వ్యవహారంపై చర్చ జరపాలని మంత్రివర్గం యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

## ప్రాజెక్టులో అక్రమాలకు కేసీఆరే బాధ్యుడు

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 4



కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ అందించిన నివేదికను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేబినెట్ ముందుంచారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నివేదికలోని సంచలన విషయాలు బయటపెట్టారు. బ్యారేజీల నిర్మాణాల గతప్రభుత్వం అనుసరించిన విధివిధానాలు, ఆర్థిక అవకతవకలకు సంబంధించిన పూర్తి నివేదికను జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికను నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేబినెట్ ముందుంచారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నివేదికలోని వివరాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఆయన వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టో జరిగిన అవకతవకలు, అక్రమాలకు.. ప్రత్యక్షంగా, పరోక్షంగా కేసీఆర్ బాధ్యుడని జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ నివేదికలో పొందుపరచిందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్ మొదలుకుని నిర్మాణం, నిర్వహణ వైఫల్యాలకు, అక్రమాలకు కారకులెవరనే అంశాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ నివేదిక సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టులో జరిగిన అక్రమాలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్తో పాటు మాజీ మంత్రి హరీశ్రవు ప్రధాన బాధ్యులని పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్ట్ వద్దని నిపుణులు సూచించినప్పటికీ.. ఉద్దేశపూర్వకంగా వారి నివేదికను తొక్కిపెట్టారని కాళేశ్వరం కమిషన్ తేల్చింది. ఇదే సమయంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పార్టీ ముఖ్యనేతలతో మెదక్ జిల్లా ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్లో సమావేశం నిర్వహించారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అంటూ మండిపడ్డారు. కేబినెట్ సమావేశం అనంతరం కొంతమంది నేతలు అరెస్టులు జరిగే అవకాశముందని.. అయిన ఆందోళపడవద్దని పార్టీ శ్రేణులకు సూచించారు.

## రాష్ట్రపతితో ప్రధాని మోదీ, అమిత్ షా వరుస భేటీ



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 4

ప్రధాని నరేంద్ర మోడీ, హెూంమంత్రి అమిత్ షా వేర్వేరుగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ అయ్యారు. ఒకే రోజున ఈ సమావేశాలు జరగడం చర్చనీయాంశమైంది. ఈ భేటీల వెనుక ఉన్న కారణాలు వెల్లడి కాలేదు. వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయి. ఆగస్టు 12 వరకూ కొనసాగనున్న సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్ పై చర్చ జరుగుతోంది.

## అరెస్ట్ చేయొచ్చు కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు

### మాజీ సీఎం కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 4




ఈరోజు కేటీఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డితో ఎర్రవెల్లి లోని తన ఫామ్ హౌస్ లో సమావేశం అయ్యారు. ఈ భేటీలో కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఊహించినదే అని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న కేబినెట్ సమావేశంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్సు కమిషన్ నివేదికను పవర్ పాయింట్ ద్వారా ప్రజెంటేషన్ చేశారు. అదే సమయంలో మెదక్ జిల్లా ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్లో పార్టీ ముఖ్య నేతలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఊహించినదేనని స్పష్టం చేశారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కొంత మంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చు.. భయపడ వద్దని వారికి సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదన్నవాడు అజ్ఞాని అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాళేశ్వరంపై కేబినెట్లో ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దామని పార్టీ నేతలతో మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.






## అసెంబ్లీ ప్రాంగణంలోని గాంధీ విగ్రహం వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన.



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 4

ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాలు పాటించాలని, త్వరగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వెంటనే అనర్హత వేటు వేయాలని నినాదాలు






## కేసీఆర్ కీలక సమావేశం ముఖ్య నేతలు హాజరు. కవిత అంశంపై చర్చ.!

### ఉదయం మాజీ మంత్రి జగదీశ్ రెడ్డితోనూ కేసీఆర్ సమావేశం అయ్యారు.

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 4



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక సమావేశం నిర్వహిస్తున్నారు. సిద్ధిపేట జిల్లా ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో బీఆర్ఎస్ ముఖ్య నేతలతో ఆయన భేటీ అయ్యారు. ఇందులో మాజీ మంత్రులు హరీశ్ రావు, ప్రశాంత్ రెడ్డిలతో పాటు కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలపై కేసీఆర్ చర్చిస్తున్నట్లు సమాచారం. ఈ సమావేశంలో కవిత అంశం చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఉదయం మాజీ మంత్రి జగదీశ్ రెడ్డితోనూ కేసీఆర్ సమావేశం అయ్యారు. అయితే, ఇందులో కవిత అంశం చర్చకు రాలేదని జగదీశ్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్సీ కవిత అంశం బీఆర్ఎస్ లో వివాదాస్పదంగా మారింది. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, పార్టీ కీలక నేతలను ఉద్దేశించి ఆమె చేసిన వ్యాఖ్యలు పార్టీ శ్రేణుల్లో కలకలం రేపాయి. ఈ నేపథ్యంలో కీలక నేతలతో కేసీఆర్ సమావేశమవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇందులో కవిత అంశం చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. రోజురోజుకి కవిత అంశం పార్టీలో వివాదాస్పదంగా మారుతుండటంతో ఇటు నాయకులు, అటు కార్యకర్తలు కొంత ఆందోళన చెందుతున్న పరిస్థితి ఉంది. పార్టీకి మరింత ఇబ్బందికరంగా మారకముందే కవిత విషయంలో కేసీఆర్ ఒక నిర్ణయం తీసుకోవాలని నాయకులు, కార్యకర్తల నుంచి డిమాండ్ వస్తోంది. ఈ ఉదయం కేసీఆర్ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డితో భేటీ అయ్యారు. ఇప్పుడు హరీశ్ రావు, ప్రశాంత్ రెడ్డిలతో సమావేశం అయ్యారు. దీంతో ఏం జరగనుంది? కవిత విషయంలో కేసీఆర్ తీసుకునే నిర్ణయం ఏంటి? అనే దానిపై బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది.

## అత్తమామలు ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 4

బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం 72 గంటల నిరాహారదీక్ష ప్రారంభానికి ముందు అంతా మంచి జరగాలని తన నివాసంలో పూజలు నిర్వహించి, అత్తమామలు దేవనపల్లి రాంకిషన్ రావు - నవలత, భర్త అనిల్ ఆశీర్వాదం పొందిన ఎమ్మెల్సీ కవిత

## ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత 72 గంటల నిరాహార దీక్షకు సర్వం సిద్ధం



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 4

స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ తో కవిత దీక్ష ఉదయం 10 గంటలకు ప్రారంభంకానున్న నిరాహార దీక్ష ఇందిరాపార్కు లోని ధర్నా చౌక్ లో ఏర్పాట్లు పూర్తి.

## రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ లో బంగారు పతకం సాధించిన సింబాకు సిపి అభినందనలు

### రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పోలీస్ డాగ్ గా రామగుండం పోలీస్ కమీషనరేట్ నార్కోటిక్ డాగ్ "సింబా" ఎంపిక



వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 4 వరంగల్ జిల్లా మమునూరు పిటిసిలో జరిగిన తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ లో కాళేశ్వరం జోన్ నుండి నార్కోటిక్ డాగ్ విభాగం పోటీలో పాల్గొనీ గంజాయి, మత్తు పదార్థాలను గుర్తించడం లో పోలీసు జాగిలం సింబా, డాగ్ హ్యాండ్లర్ ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎం. వేణుగోపాల్ కృష్ణ గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. అదేవిదంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పోలీస్ డాగ్ గా "సింబా" ఎంపిక కావడం జరిగింది. ఈరోజు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తమ కార్యాలయం లో నార్కోటిక్ డాగ్ సింబా, డాగ్ హాండ్లర్ ను అభినందనచడం జరిగింది. 2026 సంవత్సరం ఫిబ్రవరిలో పూణేలో జరిగే నేషనల్ పోలీసు డ్యూటీ మీట్ లో పాల్గొని మరిన్ని పతకాలు సాధించాలని తెలంగాణ రాష్ట్రానికి, రామగుండం పోలీస్ కమీషనరేట్ కి మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్ ఐపీఎస్., పెద్దపల్లి డిసిపి పి. కరుణాకర్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, ఆర్ ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామనమూర్తి సంపత్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అభివృద్ధి పథకాలను క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారం చేయాలి




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.

రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీ, నాయకులు- కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏ రవికుమార్ మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లు ఇతర సంక్షేమ పథకాలకు పూర్తిగా అర్హులైన లబ్ధిదారులకే అధికారులు అందజేస్తున్నారని, లబ్ధిదారులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, పథకాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నూటికి నూరు శాతం పేద ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ స్థాయిలో విజయం సాధించే దిశగా కార్యకర్తలు, శ్రేణులు సంసిద్ధం కావాలని కోరారు. మరి ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రతిపక్ష పార్టీలు లబ్ధిదారులకు మోసపూరిత మాటలు చెబుతూ లబ్ధిదారులను అయోమయానికి గురి చేస్తున్నారు , ప్రతిపక్ష పార్టీల ఎత్తుగడలకు లబ్ధిదారులు మోసపోకుండా ఇందిరమ్మ కమిటీ సభ్యులు వార్డుల్లో లబ్ధి పొందిన ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇల్లు కట్టుకునే విధంగా వారి వెంట ఉండి భరోసా కల్పించే విధంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది, ఇప్పటికే మక్తల్ టౌన్ లో బేస్మెంటు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు వారి ఖాతాలో లక్ష రూపాయలు జమ కావడం జరిగింది , ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలను లబ్ధి పొందుతున్నటువంటి లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరడం జరిగింది , గత పాలకులు వారి పాలనలో ఏ ఒక్క వర్గానికి న్యాయం చేయలేదు, సంక్షేమ కార్యక్రమాల్లో తీసుకున్న%ట% అభివృద్ధి కార్యక్రమాల్లో తీసుకున్న గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ ప్రజలలో అసహనానికి గురి కావడం జరిగింది, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి గత 18 నెలల నుండి రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో సంక్షేమము%ట% అభివృద్ధి జోడెద్దుల గుర్రాల లాగా పరుగులు పెట్టిస్తున్నారు, ప్రజల మన్నలను పొందుతున్న నాయకుడు డాక్టర్ వాకిటి శ్రీహరి , ఆయన ఆదేశాల మేరకు మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునివ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గొల్లపల్లి నారాయణ , వల్లంపల్లి లక్ష్మణ్ , కర్రెమ్ అంజప్ప, మిస్కిన్ నాగరాజు , ప్యాట్ల నర్సింలు, ఫయాజ్, అస్సాముద్దీన్ ,శాలం, మహమ్మద్ అఫ్రోజ్ , కల్లూరి గోవర్ధన్, భీమేష్, జుట్ల చిన్న అంజప్ప , గార్లపల్లి అశోక్ గౌడ్, శంషొద్దీన్, మందుల నరేందర్ ,కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, టీవీ 9 వెంకటేష్, గుంతలి శివకుమార్ ,మహమ్మద్ రఫ్, నీల గౌడ్, ఆనంద్ , ఆత్మూర్ వెంకట్ రెడ్డి , మహేష్, మొగులప్ప, బోయ నరసింహ, వెంకట్ రెడ్డి, ప్యాట్ల లక్ష్మన్న, రాములు గౌడ్, బహదూర్, నరసింహులు గౌడ్, అశోక్ ,తిరుమలాపూర్ నరసింహ ,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఒకరి తర్వాత ఒకరు ఇద్దరు బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యేలు రాజీనామ




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 4

హైదరాబాద్ అవినీతి ఆరోపణలు, వరుస విచారణలు ఎదుర్కొంటున్న బీఆర్?ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. బీఆర్ఎస్ కీలక నేత, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహం బీఆర్?ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు బీఆర్?ఎస్ అధినేత కేసీఆర్?కు రాజీనామా లేఖలను పంపారు. ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా బీఆర్?ఎస్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న గువ్వల రాజీనామా గులాబీ పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. చడిచప్పుడు లేకుండా గువ్వల పార్టీకి ఎందుకు రాజీనామా చేశారని చర్చ పార్టీలో మొదలైంది. టీబీజేపీ చీఫ్ రామచందర్ రావు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణతో భేటీ అయిన తర్వాత గువ్వల గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పారు. దీంతో గువ్వల బాలరాజు బీజేపీలో చేరనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అలంపూర్ మాజీ ఎమ్మెల్యే కూడా గులాబీ పార్టీకి రిజైన్ చేశారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ దక్కకపోవడంతో అప్పటి నుంచి అబ్రహం పార్టీపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. తనకు కాకుండా విజయుడికి అలంపూర్ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడంతో అబ్రహం అప్పట్లోనే బీఆర్?ఎస్ పార్టీతో సంబంధాలు తెంచుకుంటున్నారని ప్రచారం జరిగింది. అబ్రహం బీజేపీలో జాయిన్ కాబోతున్నారని పెద్ద ఎత్తున మీడియాలో వార్తలు కూడా వచ్చాయి. కానీ ఆయన తాజాగా బీఆర్ఎస్ పార్టీకి రాజీమా చేశారు. అబ్రహం కూడా గువ్వల బాలరాజు బాటలోనే కాషాయ తీర్థం పుచ్చుకోనున్నట్లు పొలిటికల్ సర్కిల్స్?లో ప్రచారం జరుగుతోంది. కాళేశ్వరం రిపోర్టు, లోకల్ బాడీ ఎన్నికలు, ఎమ్మెల్సీ కవిత తిరుగుబాటుతో గందరగోళంలో ఉన్న బీఆర్?ఎస్?కు ఒకేసారి ఇద్దరూ మాజీ ఎమ్మెల్యేలు రాజీనామా చేయడంతో ఊహించని షాక్ తగిలినట్లైంది.

# చలో ఢిల్లీ.

**మంత్రి సీతక్క ఆదేశాల మేరకు మరియు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ గారితో ఢిల్లీకి ప్రయాణం.**

**బీసీల రిజర్వేషన్ కోసం డిల్లీ నడిబొడ్డున 5,6,7 తేదీల్లో పోరాటం.**

**ములుగు జిల్లా నుండి భారీగా ఢిల్లీ బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

ములుగు నివాస్ న్యూస్ ఆగస్టు 4

బీసీల అభ్యున్నతే నాయొక్క ధ్యేయం అంటున్న ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగ అధ్యక్షులు వంగ రవి యాదవ్ సోమవారం రోజున డిల్లీలో 5,6,7 వ తేదీల్లో జరిగే బీసీ రిజర్వేషన్ న్యాయ పోరాటానికి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగ అధ్యక్షులు వంగ రవి యాదవ్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా నుండి భారీగా ఢిల్లీకి బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ తో పాటుగా వంగ రవి యాదవ్ కలిసి ప్రయాణిస్తూ, బీసీల సమస్యలను విన్నవించడం జరిగింది. ఈ సందర్భముగా రవి యాదవ్ మాట్లాడుతూ బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్రానికి పంపగా బీసీల జనాభా దామాషా ప్రకారం వారి వాటా వారికి దక్కాలనే న్యాయ కోరికను కూడా తీర్చలేని స్థితిలో బీజేపీ పార్టీ ఉందని,కేంద్ర ప్రభుత్వం మెదలు వంచడానికి తెలంగాణ రాష్ట్రం అమలు చేసిన 42%రిజర్వేషన్ తొందరగా అమలు చేసేలా కేంద్రం ఆమోదం తెలపడానికి, డిల్లీ నడిబొడ్డున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే బీసీల రాజకీయ రిజర్వేషన్ న్యాయ పోరాటానికి తాము సిద్ధం అని అన్నారు. బీసీల వాటా బీసీలకు దక్కాలని కోరారు. ప్రధాన మంత్రి బీసీ



అని చెప్పుకునే బీజేపీ పార్టీ బీసీల రిజర్వేషన్ విషయంలో మాత్రం ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తుంది అని అన్నారు. బీసీలను నమ్మించి మోసం చేసే పార్టీ బీజేపీ పార్టీ అని అన్నారు. డిల్లీలో బీసీల గొంతు గట్టిగా వినపడేలా మా పోరాటం గట్టిగానే చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

## కాళేశ్వరం నివేదికపై చర్చించేందుకు నేడు కేబినెట్ భేటీ తదుపరి చర్యలకు సీఐడీ చేతికి?

**జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికపై నేడు కేబినెట్ భేటీనిర్మాణంలో లోపాలు, బాధ్యులను పేర్కొన్న కమిషన్ అధికారుల కమిటీతో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చర్చలు**

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 4

కాళేశ్వరం ఆనకట్టలకు సంబంధించి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై ఇవాళ తెలంగాణ మంత్రివర్గం చర్చించనుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారుల కమిటీ 700కు పైగా పేజీల నివేదికలోని అంశాలను క్లుప్తంగా కేబినెట్?కు నివేదించనుంది. 3 ఆనకట్టల ప్రణాళిక మొదలు నిర్మాణం, నిర్వహణ వరకు జరిగిన లోపాలను కమిషన్ ఎత్తిచూపింది. అందుకు బాధ్యుల్ని కూడా పేర్కొంది. అయితే తదుపరి చర్యల కోసం ఈ వ్యవహారాన్ని సీఐడీకి అప్పగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు

కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణానికి సంబంధించి డీపీఆర్ మొదలుకొని నిర్మాణం, నాణ్యత, నిర్వహణ వరకు అనేక లోపాలు, అక్రమాలు జరిగినట్లు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం తదుపరి కార్యాచరణకు సిద్ధమవుతోంది. బ్యారేజీల నిర్మాణంలో లోపాలను ఎత్తిచూపడంతో పాటు ఏ వైఫల్యానికి ఎవరు బాధ్యులో సవివరంగా పేర్కొంది. గతంలో న్యాయ విచారణ కమిషన్ల నివేదికలపై ఏ రాష్ట్రంలో ఏం చేశారనే అంశాలపై నేటి కేబినెట్ భేటీ దృష్టి సారించే అవకాశం ఉంది. కమిషన్ ఇచ్చిన 700 పేజీల నివేదికలోని అంశాలను అధికారుల బృందం క్లుప్తంగా ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిసింది. వ్యక్తిగత నిర్ణయాలు, రాజకీయ నాయకత్వ ప్రభావంతో పరిపాలన, ప్రణాళికపరమైన లోపాలతో పాటు సాంకేతిక అంశాలను విస్మరించారని కమిషన్ పేర్కొన్నట్లు అధికారుల కమిటీ అభిప్రాయపడినట్లు తెలిసింది. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదివారం అధికారుల కమిటీ సభ్యులతో సమావేశమై నివేదికలోని అంశాలపై చర్చించినట్లు తెలిసింది.

ప్రజాధనం దుర్వినియోగం

ఆర్థిక అవకతవకలు, నిబంధనలకు తూట్లు పొడవటం సహా ప్రాజెక్టు అధికారులు, నిర్మాణ సంస్థతో కుమ్మక్కయ్యారని, మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో భారీగా ప్రజాధనం దుర్వినియోగమైందని, అందులో ఎవరెవరి పాత్ర ఏమిటనే విషయాలను కమిషన్ వివరంగా పేర్కొన్నట్లు తెలిసింది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, ఈటల రాజేందర్‌తో పాటు ఐఏఎస్ అధికారులు, సీనియర్ ఇంజినీర్ల పాత్ర గురించి కమిషన్ నివేదించినందున మంత్రివర్గం తీసుకొనే నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది.

గత ప్రభుత్వ నిర్ణయాలే కారణం

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించాలనే నిర్ణయం ప్రభుత్వానిది కాదని, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యక్తిగతంగా తీసుకొన్నారని, బ్యారేజీలు దెబ్బ తినడానికి కేసీఆర్ తీసుకొన్న నిర్ణయాలు కారణమని కమిషన్ పేర్కొన్నట్లు సమాచారం. ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, కాళేశ్వరం నిర్మాణ సమయంలో నీటి పారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఎస్.కె.జోషి, అప్పటి సీఎంవోలోని ఓఎస్‌డీ స్మితా సబర్వాల్‌తో పాటు మాజీ ఈఎన్సీలు, మాజీ సీఈలు, ప్రస్తుత ఈఎన్సీలు టి.శ్రీనివాస్, హరిరాం, సీఈలు సుధాకర్‌రెడ్డి, ప్రమీల పాత్రను వెల్లడించినట్లు తెలిసింది.

వ్యయాన్ని ఎల్ అండ్ టీ భరించాలి

డీపీఆర్ తయారీకి వాప్కోస్ సంస్థకు ఇచ్చిన రూ.6.77 కోట్లు వసూలు చేయాలని కమిషన్ సిఫారసు చేసినట్లు సమాచారం. కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా ఆర్థిక అవకతవకలు జరిగాయని, ప్రజాధనం దుర్వినియోగం కావడానికి బోర్డు సభ్యులు బాధ్యులని నివేదించింది. క్రిమినల్ బీచ్ ఆఫ్ ట్రస్ట్ కింద అధికారులపై చర్యలు తీసుకోవాలని కమిషన్ సిఫార్సు చేసింది. మేడిగడ్డ ఆనకట్ట నిర్మించిన ఎల్ అండ్ టీని తప్పుపట్టింది. ఆనకట్టకు సంబంధించి ఆ సంస్థకు ఏ సర్టిఫికెట్ ఇవ్వరాదని, ఏడో బ్లాక్ పునరుద్ధరణతో పాటు మిగిలిన లోపాల సవరణకు అయ్యే వ్యయాన్ని ఎల్ అండ్ టీ భరించాలని కమిషన్ స్పష్టం చేసింది. అన్నారం, సుందిళ్ల ఆనకట్టల్లో ఉన్న లోపాలను ఆయా సంస్థలే సరిదిద్దాలని కమిషన్ తెలిపింది. ఈ నేపథ్యంలో ఇవాల్టి మంత్రివర్గ సమావేశంలో తీసుకొనే నిర్ణయం కీలకం కానుంది. తదుపరి చర్యల కోసం ఈ వ్యవహారాన్ని సీఐడికి అప్పగించే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది...

## గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి.

**విద్యార్థులను పరామర్శించిన గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ వాంకుడుతు.అమర్ సింగ్.**



నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి

గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో పట్ల వారి ఆరోగ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ అమర్ సింగ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు సీజనల్ వ్యాధులు జ్వరము నీరసము గా ఉండటంవల్ల స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందిస్తున్న విషయం తెలుసుకొని గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ అమర్ సింగ్ గిరిజన సంఘం జిల్లా నాయకులు లాకావత్ కుమార్ విద్యార్థులతో మాట్లాడారు. వైద్యాధికారిని విద్యార్థుల ఆరోగ్యం పట్ల వాకాపు చేయడం జరిగినది. వాతావరణంలో మార్పులు రావడం వలన సీజన్ జ్వరము దగ్గు జలుబు లాంటి వైరల్ జ్వరాలు అలాగే అనేక రకాల ఆరోగ్య సమస్యలు రావడం జరిగే అవకాశం ఉన్నందున, అధికారులు,పాఠశాల సిబ్బంది అప్రమత్తంగా ఉండి, ప్రతిరోజు విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఆరతిసి, వైద్యాధికారులను సంప్రదించి తగిన మందులు పంపిణీ చేయాలని అలాగే పారిశుధ్యం సక్రమంగా ఉండాలని, ఆహార పదార్థాలు పరిశుభ్రమైనవి వాడాలని విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడు బాధ్యత పాఠశాల సిబ్బందిపై ఉన్నదని పేర్కొన్నారు.ప్రతి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఇద్దరు వైద్య ఆరోగ్య సిబ్బందిని నియమించి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం చలో ఢిల్లీ....



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం రేపటి నుంచి రెండు రోజుల పాటు ధర్నా చేపట్టనుంది. ఈ క్రమంలో 'చలో ఢిల్లీ' కార్యక్రమం ప్రారంభమైంది. చర్లపల్లి నుంచి ప్రత్యేక రైలులో కాంగ్రెస్ నేతలు మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్తో పాటు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ సర్ఫరాజ్, భాస్కర్, మాగనూర్ యూత్ కాంగ్రెస్. దండు ఆనంద్ ఢిల్లీకి బయల్దేరారు.

## గుడెబల్లూరు గ్రామంలో. రోడ్డు వసతులు లేక శ్మశానానికి. మోకాలు లోతు. నీటిలో మృతదేహాన్ని మూసుకేళుతున్న దృశ్యం.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.

కృష్ణ మండలం గుడెబల్లూర్ గ్రామంలో అష్టకష్టాలు పడుతున్నారు. గ్రామంలో ఎవరైనా మరణించినా శ్మశానానికి తీసుకెళ్లే రోడ్డు లేక మోకాలి లోతు నీటిలో మృతదేహన్ని మోసుకెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే., మంత్రి వాకిటి శ్రీహరి గతంలో రోడ్డు వేస్తానని హామీ ఇచ్చినప్పటికీ అమలు కాలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మంత్రి స్పందించి రోడ్డు నిర్మించాలని వారు కోరుతున్నారు.

## రేవంత్ కు షాక్ ఇచ్చిన రాజగోపాల్ రెడ్డి




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 4

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోషల్ మీడియా జర్నలిస్టులకు మద్దతు ప్రకటించారు. నిబద్ధతతో పనిచేసే జర్నలిస్టులకు నా మద్దతు ఎప్పుడూ ఉంటుంది అని ఆయన ట్వీట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా రాజగోపాల్ రెడ్డి గళం వినిపిస్తున్నారని తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## అస్తమించిన గిరిజన సూర్యుడు మాజీ సీఎం శిబు సోరెన్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన మంత్రి సీతక్క.

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 4

ఝార?ండ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ మృతిపట్ల తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి మరియు మహిళా, సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, సంతాపం వ్యక్తం చేశారు. తదనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ... శిబూ సోరెన్ ఝార?ండ్ ముక్తి మోర్చా వ్యవస్థాపకుడిగా.., ఝార?ండ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడు సార్లు పనిచేశారన్నారు. ముఖ్యంగా ఆయన గిరిజన సంఘాల హక్కుల కోసం, ఝార?ండ్ రాష్ట్ర ఏర్పాటు కోసం నిరంతరం పోరాడిన నాయకుడిగా ప్రసిద్ధి చెందిన విషయాన్ని గుర్తు చేశారు. ఆదివాసీ హక్కుల కోసం ఆయన సాగించిన పోరాటం భారతదేశ సామాజిక రాజకీయ చరిత్రలో చిర స్థాయిలో నిలిచిపోతుందన్నారు. ఆదివాసీ హక్కుల కోసం నిరంతరంగా పోరాడిన ఆయన జీవితమే ఒక సందేశమని కొనియాడారు. దేశానికి, ముఖ్యంగా ఆదివాసీ సమాజానికి గురూజీ మృతి తీరని లోటుగా పేర్కొన్నారు. శిబు సోరెన్ చూపిన మార్గం ఈనాటి తరాలకు మార్గదర్శిగా నిలుస్తుందన్నారు.ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు మంత్రి సీతక్క తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు



# వాటాలు పంచుకోలేకే కేటీఆర్, కవిత కొట్లాట పీసీసీ చీఫ్



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 4

దోచుకున్న సంపద వాటాలను సరిగ్గా పంచుకోలేకే కేటీఆర్ కవిత కొట్లాడుకుంటున్నారని పి సి సి చీఫ్, మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. కొడుకు, కూతురు కొట్లాటను భరించలేకే కెసిఆర్ ఫామ్‌స్ పరిమితం అయ్యారని ఎద్దేవా చేశారు. బీసీ రిజర్వేషన్లకు కిషన్ రెడ్డి శనిలా అడ్డ తగులుతున్నారని, సికింద్రాబాద్లో మెజారిటీలు బీసీలనే విషయాన్ని మర్చిపోవద్దని గుర్తు చేశారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్లో జనహిత పాదయాత్రలో ఆయన మాట్లాడారు.

# బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ, కవితమ్మ కు సంఘీభావం తెలిపిన తెలంగాణ ఉద్యమ నాయకుడు రుద్రసముద్రం రామలింగం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.

బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్రంలో ఉన్న బీసీ బిడ్డలు అంతా ఏకంకావాలి బీసీలకు హక్కులు వచ్చాకే స్థానికసంస్థల ఎన్నికలు జరపాలి బీసీ రిజర్వేషన్ల కోసం తమిళనాడులో 9 సంవత్సరాలు స్థానికసంస్థల ఎన్నికలు జరగలేదు తమిళనాడు పట్టుపట్టడంతోనే బీసీ రిజర్వేషన్లు సాధ్యం అయ్యాయి రాజకీయ పార్టీలు ఏం మాట్లాడినా పట్టించుకోకుండా బీసీ రిజర్వేషన్ల సాధనకోసం బీసీలు ఏకం కావాలి కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ చెప్పింది చెప్పినట్టు అమలు చేయాలి బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీ జంతర్ మంతర్ లో సైతం దీక్షకు దిగుతాం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే గాంధీ చెప్పిన అహింసా మార్గంలోనే 42శాతం రిజర్వేషన్లు సాధిస్తాం తెలంగాణబీసీబీల్ కేంద్రంపై నెపాన్ని నెట్టి కాంగ్రెస్ చేతులు దులుపుకోవాలని చూస్తుంది రిజర్వేషన్లు రాష్ట్రానికి సంబంధించిన వ్యవహారమని బీజేపీ చెప్తుంది ముస్లింలకు 10శాతం రిజర్వేషన్లు ప్రత్యేకంగా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించాలి బీసీ, ముస్లిం రిజర్వేషన్లు వేర్వేరుగా ఉండాలి కేంద్రంలో ఉన్న బీజేపీ సంతకాలు పెట్టడం లేదని బీసీలను కాంగ్రెస్ మోసం చేయవద్దు బీసీలకు హక్కులు వచ్చాకనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

# రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్ చేరు: ఆగస్టు 4 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయినిగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామానికి చెందిన కుమ్మరి బస్వరాజు గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని సోమవారం ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, వెంకట్ రెడ్డి, దశరథ రెడ్డి, పాండు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రికగ్నేషన్ యాప్ ను కొందరుగ్రామపంచాయతీ కార్యదర్శులు మోసం చేయడానికి ఉపయోగించడం అధికారులను విస్మయానికి గురిచేసె




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 4

తెలంగాణ పంచాయతీరాజ్ శాఖలో ప్రస్తుతం నకిలీ అటెండెన్స్ వ్యవహారం పెద్ద దుమారాన్ని రేపుతోంది. పారదర్శకత, జవాబుదారీతనం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫేస్ రికగ్నిషన్ యాప్‌ను కొందరు గ్రామ పంచాయతీ కార్యదర్శులు మోసం చేయడానికి ఉపయోగించడం అధికారులను విస్మయానికి గురిచేసింది.

విధులు సరిగా నిర్వర్తించకుండా.. గ్రామాలకు వెళ్లకుండానే, తప్పుడు ఫోటోలు, ఫేక్ వివరాలు సమర్పించడం.. అందులో ఏకంగా ముఖ్యమంత్రి ఫోటోలు, ఖాళీ కుర్చీల చిత్రాలను అప్‌లోడ్ చేసి అటెండెన్స్ వేసుకున్న వందల మంది కార్యదర్శులు అభాసుపాలయ్యారు.

మంత్రి సీతక్క సీరియస్..

వందల సంఖ్యలో నకిలీ హాజరు నమోదవ్వడంపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిని ఉపేక్షించవద్దని సంబంధిత అధికారులను హెచ్చరించారు.

దీంతో ఈ ఘటనపై విచారణ చేపట్టిన అధికారులు, ఇప్పటివరకు 553 మంది పంచాయతీ సెక్రెటరీలు ఫేక్ అటెండెన్స్ వేసినట్లు గుర్తించారు.

తీసుకున్న చర్యలు..

అవుట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఒక పంచాయతీ కార్యదర్శిని వెంటనే సర్వీస్ నుంచి తొలగించారు. మరో 15 మందిని సస్పెండ్ చేశారు.

# జారండ్ మాజీ ముఖ్యమంత్రి ఇక లేరు




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 4

జారండ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మాజీ మంత్రి శిబూ సోరెన్(81) ఇక లేరు. దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం తుదిశ్వాస విడిచారు. నెల రోజులకు పైగా సోరెన్ ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మూత్రపిండాల సంబంధిత సమస్యల కారణంగా శిబూ సోరెన్, జూన్ చివరి వారంలో ఆసుపత్రిలో చేరిన సంగతి తెలిసిందే. కాగా, తన తండ్రి మరణ వార్తను జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సోషల్ మీడియా ఎక్స్ ద్వారా తెలియజేశారు.

# పోక్సో కేసులో కొరియోగ్రాఫర్ బాలకృష్ణ అరెస్ట్




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 4

బాలికపై లైంగిక వేధింపుల కేసులో టాలీవుడ్ కొరియోగ్రాఫర్ అరెస్ట్ అయ్యాడు. బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ ఢీ షో డ్యాన్సర్, కొరియోగ్రాఫర్ బాలకృష్ణ మాస్టర్‌పై గచ్చిబౌలి పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేసి, అరెస్ట్ చేశారు. కుటుంబ కలహాలతో మొదటి భర్తతో విడిపోయిన ఓ మహిళను బాలకృష్ణ గతేడాది జులై 7న రెండో వివాహం చేసుకున్నాడు. సదరు మహిళకు 10వ తరగతి చదువుతున్న కుమార్తె (14) ఉంది. ముగ్గురు కలిసి గచ్చిబౌలిలోని ఒకే ఇంట్లో నివాసం ఉంటున్నారు. కొంతకాలంగా బాలకృష్ణ మాస్టర్ తన మైనర్ కుమార్తె పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తుండడంతో సదరు మహిళ జులై 9న గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు అతనిపై పోక్సో కేసు నమోదు చేశారు. తనపై కేసు నమోదు కాగానే నిందితుడు పరారయ్యాడు. దీంతో అతని కోసం గాలించిన పోలీసులు.. బెంగళూరులోని తన అన్న వద్దకు వెళ్లాడని తెలుసుకొని, అతన్ని అరెస్ట్ చేసి కంది జైలుకు తరలించారు. కాగా, గతంలో పలువురు యువతులు, మహిళలను బాలకృష్ణ మోసం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి...

# తెలంగాణ రాష్ట్రంలో 2.5 కోట్ల మందికి డిజిటల్ హెల్త్ కార్డులు

## ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ జారీలో వేగం పెంచిన ప్రభుత్వం
## ఇప్పటికే 68 లక్షల మంది హెల్త్ రికార్డులు డిజిటలైజేషన్
## పాత రిపోర్టులు డిజిటల్ గా చూసుకునే వెసులుబాటు
## 36 లక్షల అకౌంట్స్?తో హైదరాబాద్ జిల్లా టాప్

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 4




రాష్ట్రంలో డిజిటల్ హెల్త్ కార్డుల జారీ వేగంగా కొనసాగుతున్నది. కేంద్రం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్(అభా) ద్వారా ఇప్పటి వరకు రాష్ట్రంలో 2.50 కోట్ల మంది డిజిటల్ హెల్త్ కార్డులు పొందారు. వీరిలో 68 లక్షల మంది తమ హెల్త్ రిపోర్టులను అభాతో అనుసంధానం చేసుకున్నారు. ఒక్క జులై నెలలోనే 2.36 లక్షల మంది తమ హెల్త్ రికార్డులను డిజిటల్‌గా లింక్ చేసుకోవడం విశేషం. హెల్త్ రికార్డులను డిజిటలైజ్ చేసి మెరుగైన ఆరోగ్య సేవలను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ స్కీమ్ ను ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద తీసుకొచ్చింది. మెడికల్ కాలేజీలు, అనుబంధ ఆసుపత్రుల్లో ఓపీ, ఐపీ, ఎమర్జెన్సీ పేషెంట్లకు అభా ఐడీ తప్పనిసరి చేయాలని ఆరోగ్య శాఖ అధికారులకు నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) ఇటీవలే ఆదేశించింది.

14 అంకెల యూనిక్ ఐడీతో హెల్త్ రికార్డులు

ఆధార్ నంబర్, డ్రైవింగ్ లైసెన్స్ ద్వారా అభా కార్డును పొందొచ్చు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది అభా ఐడీని జనరేట్ చేసి ఇస్తారు. లేదంటే పేషెంట్లే ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ అధికారిక వెబ్?సైట్? abdm.gov.in లోకి వెళ్లి కార్డ్ పొందొచ్చు. అభా కార్డుకు 14 అంకెల యూనిక్?నంబర్ కేటాయించబడుతుంది. ఈ నంబర్‌తో ఆరోగ్య సమస్యలు, ల్యాబ్ రిపోర్టులు, మందుల వివరాలు వంటి మెడికల్ రికార్డులను డిజిటల్‌గా నమోదు చేయవచ్చు. పేషెంట్ హెల్త్ హిస్టరీ మొత్తం ఈ అభా అకౌంట్ లో నిక్షిప్తమై ఉంటుంది. ఒకసారి అకౌంట్ ఓపెన్ చేస్తే, పేషెంట్ ఏ ఆసుపత్రికి వెళ్లారు, గతంలో ఎక్కడ చికిత్స తీసుకున్నారు, ఏ మందులు వాడారు, ఏ పరీక్షలు చేయించుకున్నారు వంటి వివరాలు ఈ అకౌంట్ లో నమోదవుతాయి. దీనివల్ల డాక్టర్లు పేషెంట్ సమస్యను త్వరగా అర్థం చేసుకొని చికిత్స అందించడం సులభమవుతుంది.

క్యూలైన్ ఇబ్బందులు లేకుండా

అభా కార్డ్ ద్వారా పేషెంట్లకు మరో వెలుసుబాటు కూడా ఉంది. అభా అకౌంట్ ఉంటే ఓపీ రిజిస్ట్రేషన్ కోసం క్యూలో నిలబడాల్సిన అవసరం లేదు. అభా యాప్‌ను మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకొని, ఆసుపత్రిలోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే టోకెన్ పొందవచ్చు. ఇంటి నుంచే టోకెన్ జనరేట్ చేసుకునే సౌలభ్యం కూడా ఉంది. గతంలో ఓపీ రిజిస్ట్రేషన్‌కు గంటల సమయం పట్టేది. కానీ ఇప్పుడు టోకెన్ నంబర్ చెబితే క్షణాల్లో ఓపీ స్లిప్ అందుతుంది. దీనివల్ల రోగులు క్యూలో వేచి ఉండకుండా నేరుగా డాక్టర్ వద్దకు వెళ్లవచ్చు. స్మార్ట్‌ఫోన్ ఉన్నవారు ఈ యాప్ ద్వారా సేవలు పొందితే సిబ్బందిపై భారం కూడా తగ్గుతుంది.

# రామగుండము పోలీస్ కమీషనరేట్

## అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్-XI విజయవంతం
## కమీషనరేట్ పరిదిలో లో 193 మంది విముక్తి18 కేసులు నమోదు

మంచిర్యాల్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 4



బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, మరియు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన/ వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హెూటళ్లలో, వివిధ కంపనీలలో పనిచేస్తూ మరియు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా చిల్డ్రన్ హెూమ్ కు పంపించడం జరుగుతుంది. దానిలో భాగంగా కమీషనరేట్ వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్-%శ×% కార్యక్రమం పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం గా ముగిసిందని రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ రఝా ఐపిఎస్. ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండము కమీషనరేట్ పరిధిలో ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్.ఐ మరియు నలుగురు సిబ్బందిని నియమించి టీం లు ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం జూలై 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమాన్ని కమీషనరేట్ వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించడం జరిగిందనీ, దానిలో కమీషనరేట్ పరిదిలో (193) మంది బాల బాలికలను గుర్తించడమైనదని తెలిపారు. పెద్దపల్లి జిల్లా పరిదిలో బాలురు-52, బాలికలు-19 మొత్తం మంది-71, మరియు 06 కేసులు నమోదు చేసి 08 బాలకార్మికులని విముక్తి చేసి పాఠశాల లో చేర్పించడం జరిగినది. మంచిర్యాల జిల్లా పరిదిలో బాలురు-84, బాలికలు-38, మొత్తం మంది-122 మంది మరియు 12 కేసులు నమోదు చేసి 13 మంది బాలకార్మికులని విముక్తి చేసి పాఠశాల లో చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, మరియు ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుందనీ, అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 (చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్) వారికి మరియు డైల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరనీ తెలిపారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని సీపీ అభినందించారు.

# ఏడాదిలో దాదాపు 23 వేల కోట్లు కొట్టేశారుసైబర్ నేరస్థుల చేతివాటం

## ఈ ఏడాది భారతీయులు రూ.1.2 లక్షల కోట్లు కోల్పోనున్నారని అంచనా
## రోజురోజుకూ తెలివిమీరుతున్న సైబర్ నేరస్థులు
## సోషల్ మీడియా వేదికల ద్వారా మోసాలు

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 4

| Platform | January 2024 | February 2024 | March 2024 |
|---|---|---|---|
| WhatsApp | 15355 | 13696 | 14746 |
| Telegram | 8462 | 6567 | 7651 |
| Instagram | 6708 | 5940 | 7152 |
| Facebook | 6525 | 7190 | 7051 |
| YouTube | 1591 | 1156 | 1135 |

Table: Number of complaints received by I4C in January-March 2024 (Source: I4C)

దేశంలో ఏటేటా సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డిజిటల్ స్కాంల బారిన పడి చాలామంది తమ కష్టార్జితాన్ని కోల్పోతున్నారని చెబుతున్నారు. ఒక్క 2024 లోనే సైబర్ నేరగాళ్లు భారతీయుల నుంచి రూ.22,842 కోట్లు కొట్టేశారని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నివేదిక వెల్లడించింది. ఆన్ లైన్ మోసాలకు ఈ ఏడాది భారతీయులు దాదాపు రూ.1.2 లక్షల కోట్లు కోల్పోనున్నారని ఇండియన్ సైబర్ క్రైమ్ కో ఆర్డినేషన్ సెంటర్ అంచనా వేసింది. డాటా లీడ్స్ సంస్థ నివేదిక ప్రకారం.. 2023లో ఆన్ లైన్ మోసాల బారిన పడి భారతీయులు రూ.7,465 కోట్లు కోల్పోయారు. 2022లో ఇలా కోల్పోయిన మొత్తం రూ.2,306 కోట్లు. సైబర్ మోసానికి గురయ్యామంటూ 2024లో పోలీసులను ఆశ్రయించిన వారి సంఖ్య దాదాపుగా 20 లక్షలు కాగా ఫిర్యాదు చేయని వారిని కూడా కలిపితే ఈ సంఖ్య మరింత ఎక్కువే ఉండొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఏటేటా పెరిగిపోతున్న ఆన్ లైన్ మోసాలను చూస్తుంటే సైబర్ నేరస్థులు తెలివిమీరుతున్నారని తెలుస్తోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఒక మోసం విస్తృతంగా వ్యాపించి జనాలకు దానిపై అవగాహన పెరిగిందని గుర్తించిన వెంటనే కొత్తరకం మోసాన్ని తెరపైకి తీసుకొస్తున్నారని చెబుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ కొత్త కొత్త పద్ధతులలో మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. యూపీఐ పేమెంట్లు అందుబాటులోకి వచ్చిన తర్వాత మూడేళ్లలోనే సైబర్ మోసాలు విపరీతంగా పెరిగిపోయాయని తెలిపారు. మెసేజ్ ల రూపంలో, వాట్సాప్ సందేశాల రూపంలో లింక్ లు పంపి బ్యాంకు ఖాతాలోని సొమ్మంతా ఊడ్చేయడం ఒక పద్ధతి కాగా, ఈ కామర్స్ వేదికల ఫేక్ సైట్లను సృష్టించి డబ్బులు కొట్టేయడం మరో పద్ధతి. ఆన్ లైన్ వేదికలపై ఆకర్షణీయమైన ప్రకటనలు గుప్పించి బోల్తా కొట్టించడంలో సైబర్ నేరస్థులు ఆరితేరారని నిపుణులు చెబుతున్నారు. ఖరీదైన వస్తువులను తక్కువ ధరకే అమ్ముతామంటూ ప్రలోభపెట్టి అందినకాడికి దోచేసి ఫోన్ స్విచ్ఛాప్ చేస్తుండడం సాధారణంగా మారిందని వివరించారు. గతేడాది తొలి మూడు నెలల కాలంలో వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా సైబర్ నేరస్థులు వేలాదిమందిని ముంచేశారని ఓ నివేదిక వెల్లడించింది.

# మైనింగ్‌ను వ్యతిరేకించాడని టిడిపి నేతపై పోలీసుల దౌర్జన్యం

నెల్లూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి 'కార్యకర్తలకే పెద్దపీట' పాలకవర్గ పార్టీలు తరచు చెప్పే మాట ఇది! కానీ, నేతల వ్యాపార ప్రయోజనాలకు ఆ కార్యకర్తే అడ్డుగా నిలిస్తే ఏమవుతుందో చెప్పడానికి నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు నియోజకవర్గంలో జరిగిన తాజా సంఘటనే నిదర్శనం. ఈ మండలా నికి చెందిన జంగంరెడ్డి పల్లి గ్రామ పరిధిలో ఒక కంపెనీకి మైనింగ్ తవ్వకాలకు రాష్ట్ర ప్రభుత్వం అను మతి ఇచ్చింది. వైసిపి ప్రభుత్వంలో అనుమతి ఇచ్చినా, టిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాతే తవ్వకాలకు ఆ కంపెనీ సిద్ధపడింది. టిడిపికి చెందిన కొందరు పెద్ద నేతల అండదండలతోనే ఆ కంపెనీ తవ్వకాలకు సిద్ధపడిందన్నది స్థానికంగా బహిరంగ రహస్యం. అయితే, ఈ తవ్వకాలను స్థానిక ప్రజలు వ్యతిరేకిచారు. కొద్దిరోజులుగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నారు. ఈ ఆందోళనల్లో తెలుగుదేశం పార్టీకి చెందిన ఎస్కె పేరయ్య అనే స్థానిక నాయకుడు చురుకుగా పాల్గొంటున్నారు. ప్రజలను సమీకరిస్తూ ఆందోళనల్లో ముందు పీఠిన వుంటున్నారు. దీంతో ఆయనపై పోలీసుల దృష్టి పడింది. టిడిపి నేత ఈ ఆందోళనలో కీలకంగా ఉన్న విషయాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లి, అక్కడ నుండి గ్రీన్ సిగల్ రావడంతో ఆయనపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. సోమవారం నాడు ఆయన్ను స్టేషన్‌కు పిలిపించి తీవ్రంగా హెచ్చరించారు. సంతకం చేయాలని నిర్బంధించడంతో తాను చేయనని, ఎందుకు చేయాలని ఆయన ప్రశ్నించినట్లు తెలిసింది. దీంతో స్థానిక ఎస్ఐ రఘునాథ్ ఆయన పట్ల మరింత దురుసుగా ప్రవర్తించినట్లు సమాచారం. దీంతో ఒక్కసారిగా పేరయ్య అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. వెంటనే ఆయనను పామూరు ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి సీరియస్‌గా ఉందని, మరో చోటకు తీసుకెళ్లాలని వైద్యులు చెప్పడంతో ఒంగోలులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ కూడా కష్టమని చెప్పడంతో విజయవాడకు తరలించారు.

# తెలంగాణకు బుల్లెట్ ట్రైన్



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 4

తెలంగాణకు బుల్లెట్ రైలు తీసుకురావడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. దీనిపై ప్రధాని మోదీకి ప్రతిపాదనలు సమర్పించారు.ప్రధాన నగరాలైన చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ మీదుగా బుల్లెట్ రైలు మార్గం ఉండేలా ఈ ప్రతిపాదనలు ఉన్నట్లు సమాచారం.ప్రస్తుతం ముంబై–అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ రైలు పనులు జరుగుతున్నాయి.

# సోమవారం రోజు టీ కాంగ్రెస్ నేతల 'ఛలో ఢిల్లీ'



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 4

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై చేసిన బిల్లులను రాష్ట్రపతి ఆమోదించాలని కోరుతూ ఈనెల 6న ఢిల్లీలో కాంగ్రెస్ మహాధర్నా చేపట్టనుంది. ఈ క్రమంలో తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఈరోజు(సోమవారం) 'ఛలో ఢిల్లీ' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జంతర్ మంతర్ వద్ద చేపట్టే ధర్నాలో పాల్గొనేందుకు తరలివచ్చే వారి కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక రైలు ఈరోజు ఉదయం 9 గంటలకు చర్లపల్లి రైల్వేస్టేషన్ నుంచి ఢిల్లీకి వెళ్లనుంది.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం మరియు అర్హులైన వారిని తప్పుడు ఎంక్వయిరీ తో లబ్ధి పొందలేకపోతున్న అర్హులైన వారు



వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 4

సోమవారంరోజు గ్రీవెన్స్ లో వరంగల్ జిల్లా కలెక్టర్ ని దేశాయిపేట గ్రామ ఇంద్రమ్మ ఇండ్లకు అర్హులైన వారు వారి యొక్క పేర్లు అనర్హుల జాబితాలో ఉన్నాయని కొంతమంది ఇంద్రమ్మ కమిటీ మెంబర్లు వారికి నచ్చిన వారికి పేర్లు మంజూరు చేసి అర్హులైన వారికి నష్టం చేకూర్చారు ఈ విషయంపై13/12 డివిజన్లకు సంబంధించిన అర్హులైన సుమారు 20 మంది కలిసి కలెక్టర్ గారికి దరఖాస్తులు ఇవ్వడం జరిగింది దరఖాస్తులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య శారద గారు ఇలా జరిగిన విషయం మా దృష్టికి కూడా రావడం జరిగిందని చెబుతూ మీకు ఇల్లు రాలేదని బాధపడకండి అర్హులైన వారికి కచ్చితంగా మినిస్టర్ గారితో చెప్పి మాట్లాడి మీకు మంజూరు చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఎవరు బాధపడకండి మీకు నేనున్నాను అంటూ అభయం ఇచ్చినారు మరియు ప్రభుత్వ అధికారుల సూచన (నిబంధనల ప్రకారం) మేరకు నిర్మాణం చేసినట్లయితే ఇందిరమ్మ ఇండ్లకు కావలసిన ఇసుక ఇటుకలు, కాంక్రీట్, రాడ్ బెండింగ్ , మేస్త్రీలను మ కూడా తక్కువ ధరకు ఇప్పిస్తామని చెబుతూ అధిక ధరలకు ఎవరు పనులు చేపించుకోకూడదని జాగ్రత్తలు తెలిపినారు మరియు(ఆర్థిక స్తోమత లేని వారికి) మహిళా గ్రూపులో ఉన్న (మహిళల)కు బ్యాంకు నుండి రుణం, లేదా మగవారి పేరున ఉన్న బ్యాంకు రుణం ఇప్పిస్తామని భరోసా (హామీ) ఇచ్చారు ఈ విషయం విన్న ఇందిరమ్మ ఇళ్ల అర్హులు సంతోషం వ్యక్తం చేశారు జిల్లా కలెక్టర్ ను కలిసిన వారు,( జాతీయ అంబెడ్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత)(కాంగ్రెస్ పార్టీ నాయకులు) జన్ను అనిల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు జన్ను నూతన్ బాబు, జన్ను రాజు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు దేశాయిపేట గ్రామ ప్రజలు

# డొక్కా సీతమ్మ వాహనాలను మధ్యాహ్న భోజన సరఫరా కి ఉపయోగిస్తున్నారు




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 4

ఒకప్పటి రేషన్ డోర్ డెలివరీ వాహనాలను ప్రస్తుతం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన సరఫరా కు వినియోగిస్తున్న ప్రభుత్వం. ప్రయోగాత్మకంగా వైఎస్ఆర్ కడప జమ్మలమడుగు లో వినియోగం

# ప్రిన్సిపాల్ హెచ్ఎం వార్డెన్ లు ప్రత్యేక చొరవ చూపాలి: తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ అలుగు వర్షిని

## మెనూ ప్రకారం తప్పనిసరిగా పౌష్టికారమైన ఆహారము అందించాలి



నివాస్ న్యూస్ భద్రాచలం

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులను తమ సొంత పిల్లల్లా భావించి వారికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం తప్పనిసరిగా పౌష్టికారమైన ఆహారము సమయానుకూలంగా అందేలా హెచ్ఎం వార్డెన్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ అలుగు వర్షిని సంబంధిత హెచ్ఎం లకు సూచించారు. సోమవారం నాడు ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ కార్యాలయం నుండి ఐటిడిఏ పీవోలు,డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారినిలు,డిటిడిఓలు, రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల హెచ్ఎం వార్డెన్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కల్లూరులోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఉదయం అల్పాహారం తిని అస్వస్థకు గురి అయినందున దానికి సంబంధించిన కారణాలను అడిగి తెలుసుకుని ఇకముందు ఇటువంటి పరిణామాలు జరగకుండా చూడాలని అన్నారు.ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలలో ఫుడ్ కమిటీ సభ్యులుగా పిల్లలను నియమించాలని,నెలకు ఒకసారి ఫుడ్ కమిటీని మార్పులు చేయాలని, పిల్లలకు వడ్డించే ఆహారాన్ని సంబంధిత హెచ్ఎం వార్డెన్ మరియు ఉపాధ్యాయులు టెస్ట్ చేసి ఫుడ్ మంచిగా ఉందని సర్టిఫై చేసి 15 నిమిషాలు తర్వాత పిల్లలకు వడ్డించాలని, దానికి సంబంధించిన రిపోర్టు ఏ రోజుకి ఆరోజు తనకు పంపించాలని అన్నారు రాత్రిపూట మిగిలిన ఆహారాన్ని ఎప్పటికప్పుడు బయటపడేవేయాలని, వంటగది వంట చేసే సిబ్బంది శుభ్రత పాటించాలని,మెస్ కమిటీ సభ్యులు వార్డెన్ ఇచ్చిన సామానులను కరెక్ట్ గా చెక్ చేసుకోవాలని,మూడు రోజులకు ఒకసారి స్టోర్ రూమ్ లోని సామాన్లు చెక్ చేసుకోవాలని,జీసి సి వారు సరఫరా చేసే సామాన్లు ఎక్స్పైరి డేట్ అయిపోతే వెంటనే తీసివేయాలని, కూరగాయలను జాగ్రత్తగా భద్రపరచాలని,కొత్త మెనూ మరియు సంబంధిత పిహెచ్సి డాక్టర్లు ఎస్సై తాసిల్దారులకు సంబంధించిన ఫోన్ నెంబర్లు పాఠశాల ముందు ప్రదర్శించాలని,హెచ్ఎం వార్డెన్లు ఎవరైనా సెలవు పెడితే తన దృష్టికి మరియు అడిషనల్ సెక్రెటరీ దృష్టికి తీసుకొని వచ్చిన తర్వాతనే సెలవులు పెట్టాలని,హెచ్ ఎం వార్డెన్ సిబ్బంది అందరూ ఐకమత్యంగా ఉండాలని, సంబంధిత హెచ్ఎంలు ఇన్స్టిట్యూషన్ మొత్తానికి బాధ్యత వహించాలని ఏదైనా ఇన్స్టిట్యూషన్లో పిల్లలు గనుక అస్వస్థతకు గురి అయితే వెంటనే జిల్లా కలెక్టర్,ఐటీడీఏ పీవో,సంబంధిత ట్రైబల్ వెల్ఫేర్ అధికారులకు, డిటిడివోలకు,పిల్లల తల్లిదండ్రులకు సమాచారం అందించాలని ఈ లోపల పిల్లలను దగ్గరలో ఉన్న ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించాలని,గురుకులా లలో,ఆశ్రమ పాఠశాలల్లో ఏమైనా పోస్టులు ఖాళీగా ఉంటే ఈనెల 14వ తేదీ నాటికి పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని,పిల్లలకు మాత్రం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు.

అనంతరం ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఐటీడీఏ పరిధిలో ఉన్న ఇన్స్టిట్యూషన్ కల్లూరులో మొదటిసారి జరిగిందని,హెచ్ఎం వార్డెన్ రిపోర్టు ప్రకారము కిచిడి సరిగా ఉడకలేదని అన్నారని,పిల్లలు అస్వస్థకు గురి అయిన విషయం తెలుసుకొని కల్లూరు సబ్ కలెక్టర్ మరియు తాసిల్దార్ వెంటనే వెళ్లి పిల్లలకు సకాలంలో వైద్య పరీక్షలు చేయించారని, పిల్లలకు ఎటువంటి ప్రమాదం జరగలేదని,ఇక ముందు గురుకులాలలో కానీ,ఆశ్రమ పాఠశాలలో కానీ వంట చేసే విషయంలో పొరపాట్లు దొరలకుండా జాగ్రత్తలు తీసుకునేలా ప్రిన్సిపాల్ హెచ్ఎం వార్డెన్ లకు ప్రత్యేక సమావేశం పెట్టి ఆదేశాలు జారీ చేస్తామని కమిషనర్ కు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ,ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఏటీడీవోలు అశోక్ కుమార్, చంద్రమోహన్,రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనాన్ని తనిఖీ చేసిన టిటిడి ఈవో



తిరుమల నివాస్ న్యూస్ ఆగస్టు 4

తిరుమల, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో టిటిడి భక్తులకు అందిస్తున్న అన్న ప్రసాదాల నాణ్యత, రుచిని టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు అదనపు ఈవో శ్రీ వెంకయ్య చౌదరితో కలిసి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈవో టిటిడి అందిస్తున్న అన్న ప్రసాదాల రుచి, నాణ్యతపై భక్తుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. భక్తులు టిటిడి అందిస్తున్న అన్న ప్రసాదాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు ఈవో, అదనపు ఈవోతో కలసి అన్న ప్రసాద భవనంలో అన్న ప్రసాదాలు స్వీకరించారు. తరువాత కియోస్క్ మిషన్ ద్వారా ఎస్వీ అన్నప్రసాద ట్రస్ట్ కు విరాళం అందించారు. అనంతరం ఈవో అన్నప్రసాద భవనంలోని క్యూలైన్లు, పరిశుభ్రత, ముడి సరుకుల నిల్వ గది తదితర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. తర్వాత ఈవో గ్యాస్ ప్లాంట్ ను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాదం డిప్యూటీ ఈవో శ్రీ రాజేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు. టిటిడి ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే విడుదల చేయబడినది.

# లిక్కర్ కేసు ఓ కట్టుకథ. రూ.2000 నోట్ల వీడియోతో కుట్ర బట్టబయలు అంబటి రాంబాబు

**అసలు ఉనికిలోనే లేని లిక్కర్ కేసును సృష్టించారని అంబటి ఆరోపణ**
**వైసీపీ నేతలను వేధించడానికే ప్రభుత్వం కుట్ర చేస్తోందని విమర్శ**
**చెవిరెడ్డి అనుచరుడిదంటూ ప్రచారంలో ఉన్న వీడియోపై కీలక వ్యాఖ్యలు**
**రూ.2000 నోట్ల వీడియోతో కేసును పక్కదారి పట్టిస్తున్నారని ఫైర్**
**ఏసీబీ కోర్టు ఆదేశాలతో చంద్రబాబు సిట్ కుట్ర బయటపడిందన్నారు**
**సీజ్ చేసిన నగదును పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని వెల్లడి**

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 4




లిక్కర్ కుంభకోణం కేసు పూర్తిగా కల్పితమని, కేవలం వైసీపీ ఇమేజ్ ను దెబ్బతీసి, ఆ పార్టీ నాయకులను వేధించేందుకే ఈ కేసును బనాయించారని మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అనుచరుడికి సంబంధించిందంటూ ప్రచారంలో ఉన్న వీడియో, అసలు విషయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నంలో భాగమేనని విమర్శించారు.

ఆ వీడియోలో కనిపిస్తున్న రూ.2000 నోట్ల కట్టలే ప్రభుత్వ కుట్రకు నిదర్శనమని అంబటి పేర్కొన్నారు. "ఎన్నికలు జరిగింది 2024 మే నెలలో. రూ.2000 నోట్లను రిజర్వ్ బ్యాంక్ మే 2023 నాటికే చెలామణి నుంచి ఉపసంహరించుకుంది. ఇప్పుడు బయటపెట్టిన వీడియోలో స్పష్టంగా రూ.2000 నోట్ల కట్టలు కనిపిస్తున్నాయి. దీన్నిబట్టి ఎన్నికల్లో లిక్కర్ వ్యాపారంతో వచ్చిన డబ్బును చెవిరెడ్డి పంపిణీ చేశారన్న ఆరోపణ అబద్ధమని వారే ఒప్పుకున్నట్టు కాదా?" అని అంబటి ప్రశ్నించారు. ఈ వీడియోను లిక్కర్ కేసుకు ముడిపెట్టడం ద్వారా, చంద్రబాబు వేసిన సిట్ కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు.ఈ కేసులో సిట్ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని, అందుకే కేవలం గాలి మాటలు చెబుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కేసులో భాగంగా సీజ్ చేసిన రూ.11 కోట్ల నగదు విషయంలో ఏసీబీ కోర్టు ఇచ్చిన ఆదేశాలతో ప్రభుత్వ కుట్ర బయటపడిందని తెలిపారు. ఆ నోట్ల సీరియల్ నంబర్లను నమోదు చేసి, ఫోటోలు తీయమని కోర్టు ఆదేశించినప్పటికీ, సిట్ అధికారులు ఆ ఆదేశాలను పక్కనపెట్టి, ఆధారాలను నాశనం చేసేందుకు ఆ నగదును హడావుడిగా బ్యాంకులో జమ చేశారని ఆరోపించారు. దీనిపై నిందితుల తరఫు న్యాయవాదులు కోర్టును ఆశ్రయించగా, స్వాధీనం చేసుకున్న నోట్లను విడిగా ఉంచాలని న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని గుర్తుచేశారు. కోర్టు ఆదేశాల ప్రకారం ఆ నోట్లను పరిశీలిస్తే, అవి ఎప్పుడు, ఎక్కడి నుంచి విడుదలయ్యాయో తేలిపోతుందని అంబటి వివరించారు.

ఒక తప్పును కప్పిపుచ్చుకోవడానికి చంద్రబాబు ప్రభుత్వం మరొక తప్పు చేస్తోందని, అక్రమ అరెస్టులు, తప్పుడు ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రజలు ఈ పరిణామాలన్నింటినీ నిశితంగా గమనిస్తున్నారని అన్నారు. కాగా, 2019–24 మధ్య వైసీపీ హయాంలో లిక్కర్ కుంభకోణం జరిగిందని, సుమారు రూ.3,500 కోట్ల మేర అక్రమాలు జరిగాయని సిట్ ఆరోపిస్తోంది. దీనిపై విచారణ కొనసాగుతోంది.

# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 4



మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి 'స్త్రీ శక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారు.సమర్థంగా పథకం అమలుకు చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు . పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, సీటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచిత ప్రయాణం . 6,700 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు ఉచిత ప్రయాణం కోసం రూ.1,950 కోట్ల వ్యయం అవుతుంది . 3 వేల విద్యుత్ బస్సుల కొనుగోలుకు సీఎం ఆదేశించారు. వచ్చే రెండేళ్లలో 1400 ఎలక్ట్రిక్ బస్సులో కొనుగోలు చేస్తాం. మహిళలు ఆధార్, ఓటర్ ఐడీ, రేషన్‌కార్డు ఏదొకటి చూపించాలి . డ్రైవర్లు, మెకానిక్‌ల నియామకాలు రెండ్రోజుల్లో చేపడతాం . ఆర్టీసీలో కారుణ్య నియామకాలు చేపడతాం . మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి

# గ్రామాభివృద్ధే బీజేపీ లక్ష్యం

## చిట్యాల మండలంలో మహాసంపర్క్ అభియాన్ ప్రోగ్రాం





నివాస్ న్యూస్ ప్రతినిధి

చిట్యాల మండలం, బీజేపీ పాలనలో గ్రామాల అభివృద్ధికే ప్రధాన ప్రాధాన్యత ఇవ్వబడుతోందని, పల్లె ప్రజల జీవితాల్లో మార్పు తేవడమే తమ లక్ష్యమని బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ తెలిపారు. చిట్యాల మండల కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో జరిగిన 'మహా సంపర్క్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా 'గడప గడపకు బీజేపీ సంక్షేమ పథకాలు' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోలుసాని తిరుపతిరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు దేశవ్యాప్తంగా బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రారంభించారని చెప్పారు.

ప్రజలకు అందుబాటులో:

పేదల కోసం ముద్ర లోన్లు,

ఇంటింటికీ ఎల్ఈడి బల్బులు,

యువతకు వందే భారత్ రైలు ద్వారా ఉపాధి అవకాశాలు,

మహిళల కోసం ఉజ్వల యోజన గ్యాస్ కనెక్షన్లు,

గిరిజనుల అభ్యున్నతికి సమ్మక్క – సారక్క యూనివర్సిటీ,

రామగుండం యూరియా ఫ్యాక్టరీ– ఇవన్నీ తెలంగాణ రాష్ట్రానికి పెద్ద ఊతంగా నిలిచాయని వివరించారు.

ప్రధానమంత్రి మోదీ గారి పరిపాలనకు మద్దతుగా ప్రజలు బీజేపీకి ఓటు వేయాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు.

ఇక మరోవైపు కాంగ్రెస్ పార్టీ పట్ల విమర్శలు గుప్పించిన తిరుపతిరావు,

"బూటకపు హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పటివరకు ఒక్క హామీ అయినా నెరవేర్చలేకపోయింది. ఇది ప్రజలను మోసం చేయడమే" అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:

చెక్క నరసయ్య, సుద్దాల వెంకటరాజ వీరు, సుదగాని శ్రీనివాస్, నల్ల శ్రీనివాస్ రెడ్డి, మైధం శ్రీకాంత్, గొపగాని స్వామి, మారత అశోక్, అనుపమ మహేష్, గొపగాని రాజు, మాదారపు రాజు,రాజేష్, చెన్నవేని సంపత్, కదం రాజు, కేంసారపు ప్రభాకర్, ఆవంచ రాజు, తీగల వంశీ, అశోక్ చారి, శివారెడ్డి, చింతల రాజేందర్, జూనువల వివేక్, తొట్ల మహేష్, జంజర్ల కుమార్, కల్వచర్ల కిషోర్,చెప్పాలా రాజు తదితరులు పాల్గొన్నారు. గ్రామాలఅభివృద్ధి,సమగ్ర సంక్షేమం, ప్రజల నమ్మకానికి తగిన పాలన అందించడమే బీజేపీ ధ్యేయమని ఈ కార్యక్రమం ద్వారా స్పష్టమవుతోంది. పల్లె నుంచే మార్పు ప్రారంభమవుతుందని నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఏపీలో ఆగస్ట్ 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు

క్యూ ఆర్ కోడ్ తో పంపిణీ చేస్తున్న నేపథ్యంలో, మీ కార్డులలో కుటుంబ సభ్యుల మార్పులు, చేర్పులు ఏమైనా ఉంటే ఆలోపు చేసుకోగలరు.



అమరావతి నివాస్ న్యూస్ ఆగస్టు 4

ప్రస్తుతం గ్రామ వార్డు సచివాలయాలలో సభ్యుల తొలగింపు, జోడింపు, వివరాల సవరింపులు, కొత్త కార్డుల మంజూరు వంటి ఆప్షన్స్ ఇవ్వడం జరిగింది.

# స్పెషల్ జెట్ లో లిక్కర్ స్కామ్ నిందితుడితో హీరోయిన్ తమన్నాఫొటో వైరల్

లిక్కర్ స్కామ్ నిందితుడు వెంకటేశ్ నాయుడుతో తమన్నా
చెవిరెడ్డికి అత్యంత సన్నిహితుడు వెంకటేశ్ నాయుడు
వెంకటేశ్ నాయుడు నోట్ల కట్టలు లెక్కిస్తున్న వీడియో వైరల్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 24

ఏపీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ సంచలనం రేపుతోంది. ఇప్పటికే ఈ కేసులో పలువురు ప్రముఖులు అరెస్టయ్యారు. తాజాగా వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అనుచరుడు వెంకటేశ్ నాయుడు పేరు ప్రస్తుతం మారుమోగుతోంది. నోట్ల కట్టలను ఆయన లెక్కిస్తున్న వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. తాజాగా ప్రముఖ సినీ నటి తమన్నాతో ఆయన ఫొటోలు సంచలనంగా మారాయి. సినీ ప్రముఖులతో కూడా ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయనే చర్చ జరుగుతోంది. తమన్నాతో కలిసి ప్రత్యేక జెట్ లో వెంకటేశ్ నాయుడు ప్రయాణించారు. ఈ సందర్భంగా వీరు దిగిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి. తమన్నాకు, వెంకటేశ్ నాయుడుకి మధ్య ఉన్న సంబంధం ఏమిటనే విషయంపై టాలీవుడ్ లో కూడా చర్చ జరుగుతోంది. ఈ స్పెషల్ జెట్ ప్రయాణంపై తమన్నా ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

# ఏపీ ఎంసెట్ రెండో విడత కౌన్సిలింగ్ సీట్ల కేటాయింపు వాయిదా.




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 24

ఏపీ హైకోర్టు జోక్యంతో సీట్ల కేటాయింపు వాయిదా. ఇంటర్ వేరే రాష్ట్రంలో చదివితే నాన్ లోకల్ అంటూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు. ఏపీలో పేరెంట్స్ ఆధార్ ఉంది.. ఎలా నాన్ లోకల్ అవుతామని కోర్టుకు వెళ్లిన స్టూడెంట్స్. ఇంటర్ బయట రాష్ట్రంలో చదివినా లోకల్‌గా పరిగణించాలని నీట్ విద్యార్థులకు హైకోర్టు తీర్పు. తమకు న్యాయం చేయాలని కోర్టుకు వెళ్లిన ఇంజినీరింగ్ విద్యార్థులు. కోర్టు జోక్యంతో ఎట్టకేలకు సీట్ల కేటాయింపు వాయిదా.

# అనాథ విద్యార్థులకు పవన్ కళ్యాణ్ ఆర్థిక సహాయం.


జనసేన JANASENA

04.08.2025

అనాధ విద్యార్థినీ విద్యార్థులకు
శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆర్థిక సహాయం

ఉప ముఖ్యమంత్రివర్యులుగా తనకు అందుతున్న జీతభత్యాల నుంచి పిఠాపురంలో అనాధ విద్యార్థిని విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తున్న శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఈ నెల కూడా చెక్కుల రూపంలో ధన సహాయం అందచేయడానికి ఏర్పాట్లు చేయవలసిందిగా కార్యాలయ సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. 42 మందికి అయిదువేల రూపాయల చొప్పున చెక్కులను అందచేస్తారు. ఈ చెక్కులను జనసేన క్రియాశీలక కార్యకర్తలు బుధవారం నాడు పిఠాపురంలో పంపిణీ చేస్తారు. పదిమంది క్రియాశీల కార్యకర్తలు ఈ చెక్కుల పంపిణీని నిర్వహిస్తారు.

ఇట్లు
(పి.హరిప్రసాద్)
జనసేన అధ్యక్షులవారి రాజకీయకార్యదర్శి
జనసేన కేంద్ర కార్యాలయం, మంగళగిరి.

D.No. 11-1903, Sri Lakshmi Narasimha Colony, Mangalagiri, Andhra Pradesh, Pincode: 522503, India, Contact: +91 86452 93140
www.janasenaparty.org contact@janasenaparty.org /janasenaparty

పిఠాపురం నివాస్ న్యూస్ ఆగస్టు 4

తనకు వచ్చే జీతం నుంచి పిఠాపురంలో 42 మంది అనాథ విద్యార్థులకు ఒక్కొకరికి ?5000 ఆర్థిక సహాయం అందించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.

# జగన్‌కు ప్రైవేటు సైన్యం సెక్యూరిటీ !



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 4

పోలీసుల్ని మోహరిస్తే అంత మందిని ఎందుకు పెడుతున్నారని .. తక్కువ మందిని పెడితే సెక్యూరిటీ ఇవ్వలేదని సాకులు చెబుతున్న జగన్ రెడ్డి ..తనకు ఎంత సెక్యూరిటీ కావాలో తానే డిసైడ్ చేసుకున్నారు. ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని వారి భద్రత మధ్యనే తన పర్యటనలు ఉండేలా చూసుకోవాలని డిసైడయ్యారు. అధికారం కోల్పోయిన తరవాత జగన్ కొంత మంది బౌన్సర్లను తన ఇంటి వద్ద పెట్టుకున్నారు. అలా తన పర్యటనల్లో కూడా వారు ఉండేలా చూసుకున్నారు. అదే సమయంలో తనకు జడ్ ప్లస్ భద్రత ఇవ్వడం లేదని కోర్టుల్లో పిటిషన్లు వేశారు. ఆయనకు సీఎం కంటే ఎక్కువ భద్రత కల్పిస్తున్నామని వందల మంది పోలీసుల్ని మోహరిస్తున్నామని పోలీసులు కోర్టుకు చెబుతున్నారు. ఆయన పర్యటనలు పూర్తిగా దురుద్దేశపూర్వకంగా.. అసాంఘిక శక్తులతో కలిసి సాగుతున్నాయని అనుమానిస్తున్న పోలీసులు ప్రతిక్షణం నిఘా పెడుతున్నారు. పూర్తి భద్రత కల్పిస్తున్నారు. అయితే ఇలా భద్రత కల్పించడం అంటే తన వద్దకు జనం రాకుండా నియంత్రించడం అని ఆయన అనుకుంటున్నారు. జగన్ ప్రైవేటు సైన్యంలో రిటైర్డ్ ఆర్మీ సిబ్బంది కూడా ఉన్నట్లుగా తెలుస్తోంది. పెద్ద మొద్దంలో జీతాలు ఇచ్చి మంచి దేహదారుఢ్యం ఉన్న వారిని నియమించుకోనున్నారు. ప్రభుత్వం ఇచ్చే సెక్యూరిటీని దూరంగా అంటే రెండో లేయర్ లో పెట్టి.. ఈ ప్రైవేటు సైన్యం సెక్యూరిటీ మధ్యనే జగన్ పర్యటనలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రాజీనామా




GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Public Services - Government Employees - Revised Pay Scales 2022 - House Rent Allowance (HRA) - Extension of HRA @ 24% of the basic pay subject to a maximum of Rs. 25,000/- to all employees of Secretariat and Heads of Departments upto June, 2026 - Orders - Issued.

FINANCE (HR.VI-PC&TA) DEPARTMENT

G.O.MS.No. 41 Dated: 04-08-2025

Read the following:-

1. G.O. Ms. No. 1, Finance (PC-TA) Department, Dated: 17.01.2022.
2. G.O. Ms. No. 28, Finance (PC-TA) Department, Dated: 20.02.2022.
3. G.O. Ms. No. 72, Finance (PC-TA) Department, Dated: 28.07.2024.

*******

Government issued Comprehensive Orders on implementation of 11th PRC, Revised Pay Scales, 2022, vide reference 1st read above. In the reference 2nd read above, Government have revised the rates of HRA @ 24% of the basic pay subject to a maximum of Rs. 25,000/- to all employees of Secretariat and Heads of Departments (HoDs) w.e.f. 01.01.2022 and continued upto June, 2024. The same was extended for a further period of one year from 01.07.2024 upto 30.06.2025 in the reference 3rd read above.

2. The Employees' Associations have represented to continue the HRA @ 24% beyond June, 2025 for the Secretariat and HoD employees, as the premises listed in the GO 3rd read above, still exists and the 12th PRC is yet to give its recommendations on the subject.

3. Government, after careful consideration of the entire matter and keeping in view of the welfare of the employees, have decided to extend the HRA at @ 24% of the basic pay subject to a maximum of Rs. 25,000/- to all employees of Secretariat and Heads of Departments w.e.f. 01.07.2025 and shall be continued for one more year i.e. upto June, 2026.

4. This order is available on internet and can be accessed at the address http://www.goir.ap.gov.in.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

PEEYUSH KUMAR
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
All the Departments of Secretariat, Andhra Pradesh.
All the Heads of Departments, Andhra Pradesh.

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 4

కేసీఆర్‌కు రాజీనామా లేఖ పంపిన గువ్వల బాలరాజు ఈ నెల 9న బీజేపీలో చేరనున్న గువ్వల బాలరాజు.

# తెలంగాణ స్పోర్ట్స్ హబ్ కో-చైర్మన్‌గా ఉపాసన



హైదరాబాద్, నివాస్ న్యూస్ ఆగస్టు 04

తెలంగాణ ప్రభుత్వం రామ్ చరణ్ భార్య ఉపాసన కొణిదెలను స్పోర్ట్స్ హబ్ బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్‌కు కో-చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ క్రీడా రంగాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చింది. తెలంగాణను జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో క్రీడా కేంద్రంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం స్పోర్ట్స్ హబ్‌ను ఏర్పాటు చేసింది. ఈ హబ్‌ను నిర్వహించడానికి బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ ఏర్పాటు చేశారు. ఛైర్మన్‌గా సంజీవ్ గోయెంకాను కో-ఛైర్మన్‌గా ఉపాసన కొణిదెల నియమించారు అపోలో హాస్పిటల్స్‌లో సి ఎస్ ఆర్ వైస్ ఛైర్‌పర్సన్ , యు ఆర్. లైఫ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆరోగ్యం, ఫిట్‌నెస్, యువతకు సంబంధించిన కార్యక్రమాలలో ఉపాసన పేరు తెచ్చుకున్నారు. ఆమె నాయకత్వం క్రీడాకారుల సంక్షేమం , క్రీడా విద్యపై దృష్టి సారిస్తుందని ప్రభుత్వం భావించినట్లుగా తెలుస్తోంది. ఈ పాలసీ ద్వారా తెలంగాణ క్రీడా రంగాన్ని రాజకీయ ప్రభావం నుండి దూరంగా ఉంచి, ప్రైవేట్ సంస్థలు, నిపుణులతో భాగస్వామ్యంతో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లుగా కనిపిస్తోంది.

# రోడ్డు పనులు ప్రారంభం

అనంతగిరి (అల్లూరి):అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం జీనపాడు. పెదకోట.పిన్నకోట పంచాయతీ పరిధిలో11 గ్రామాలు 2000 మంది జనాభా కొండ శిఖర గ్రామాలకు బల్లగరువునుండి వాజంగి మీదిగా దాయుర్తి టూ మద్రేబు.మీదిగా తునిసీబు 12కిలోమీటర్లు11కోట్ల63 లక్ష రూపాయలు తారు రోడ్డు నిర్మాణం కోసం జనవరి 23/2025 ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గత డిసెంబర్ తేదీ 20న బల్లగోరువు నుండి వాజంగి వర్కు కిలోమీటర్ దూరం కాలనాటికన ప్రయాణం చేసి గుమ్మంతి నుండి రాచకీయం వయా రెడ్డిపాడు వరకు బీటీ రోడ్డు శంకుస్థాపన చేశారు. బల్లగోరువు మద్రేబు ప్రధాన రోడ్డు నిర్మాణం అయితేనే. రాజకీయం రోడ్డు నిర్మాణం చేయడానికి అవకాశం ఉంటుంది. కానీ ప్రధాన రోడ్డు కి నిధులు మంజూరు చేసిన. నేటికీ అధికారులు పనులు ప్రారంభించలేదు. జిల్లా పరిషత్ రోడ్డు నుండి బల్లగరువు యా గు మ్మంతి మీదిగా రెడ్డి పాడు గ్రామానికి 2012-13 సంవత్సరంలో మూడు కోట్ల 6000 లక్షలు రూపాయలు ప్రధానమంత్రిరోజ్గార్ యోజన సడక్ నిధులు మంజూరు చేశారు.

# “నిజాయితీ కలం గర్జిస్తే అవినీతి కదలాల్సిందే!”

(జర్నలిజం ఓ ఉద్యమం - జనపక్షంలో ధైర్యంగా నిలిచే జర్నలిస్టే నిజమైన యోధుడు)

అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు : చుంచు కుమార్

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 4

“ఎన్ని పేజీలు రాసాము?” అనేది జర్నలిజం కాదు...
“ఎన్ని నిజాలు బయట పెట్టామో” అదే అసలైన జర్నలిజం!
ఈ నేటి కాలంలో...

విద్య, వైద్యం, న్యాయవ్యవస్థ ు ఇవన్నీ వాణిజ్య వ్యాపార సంస్థలుగా మారిపోయాయి. రాజకీయాలు కూడా అదే వాణిజ్య పద్ధతుల్లో నడుస్తున్నాయి. ప్రజాసేవ పేరుతో ఓట్లు కొనుగోలు చేసి అధికారం చేజిక్కించుకున్న నాయకుల చేతుల్లో నిజమైన సేవ గల్లంతయ్యింది.

ప్రజలే గమనించాలి..!
అవినీతి రాజకీయ నాయకులు,
వారి బినామీ అధికారులూ,
వారి బిలామీలు
దేశాన్ని లోపలినుంచే చిన్నాభిన్నం చేస్తున్నారు.
ఇలాంటి పరిస్థితుల్లో,
చదువుకున్న మేధావులు,
యువత, యువతులు,
ఎక్స్-సర్వీస్ మెన్లు...
ప్రజల పట్ల ప్రేమ ఉన్న వారెవరైనా
వాలంటరీగా జర్నలిజం రంగంలోకి రావాలి.
ప్రతి జర్నలిస్టు:
ఒక నిరంతర జాగ్రత్త సైనికుడిగా అవినీతిపై నిఘా పెట్టాలి
మండే జ్వాలగా మారి అక్రమాలను వెలుగులోకి తెచ్చాలి
అన్యాయాన్ని ఎదురించి జనానికి అండగా నిలవాలి
భావితరాల భవిష్యత్తు కోసం ధైర్యంగా పోరాడాలి
నకిలీ జర్నలిస్టుల పెంపు... వ్యవస్థను బలహీనపరుస్తోంది.
వారికి చెక్ పెట్టాలంటే...
నిజాయితీ జర్నలిస్టుల ఐక్యత తప్పనిసరి.
ఒక్కొక్కరు ఒక యోధుడిగా మారాలి.
పెట్టుబడిదారుల ధనకాంక్షకు విలువలతో
సమాధానం చెప్పే గొప్ప బాధ్యత జర్నలిస్టులదే.



జర్నలిజం అంటే:
బ్రాండ్ కార్పొరేట్ స్టూడియోలు కాదు
డబ్బుల దండుకోసమో పేపర్ పేరు కోసమో కాదు
బయటపడని వాస్తవాలను వెలికి తీసి
ప్రభుత్వానికి - ప్రజలకు వారధిగా నిలవడం
జర్నలిజం ఒక ఉద్యమం..!
జనపక్షంలో నిలిచే ప్రతి నిజాయితీ జర్నలిస్టు
జనసేనానిగా మారాలి..!
అవినీతి మీద గళం వేసే కలమే ఈ దేశానికి
మార్గదర్శి కావాలి.
“నిజాయితీ జర్నలిస్టుల కలం...!
అవినీతి అక్రమార్కులకు గళం!
జర్నలిస్టులు ఐక్యతగా ఉంటే
దేశ చరిత్రలే మార్చే బలం!”

చుంచు కుమార్, అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ యూనియన్, రాష్ట్ర అధ్యక్షులు

# కిచిడి తింటే విషమించిన విద్యార్థుల ఆరోగ్యం

విద్యా వ్యవస్థపై విస్మయం, పరిపాలనపై పలు ప్రశ్నల వర్షం!







చిట్యాల మండల ప్రతినిధి నివాస్‌న్యూస్ ఆగస్టు 4:

ముఖ్యాంశాలు :

కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 31 మంది విద్యార్థినులకు అస్వస్థత

విషపూరిత కిచిడీ కారణంగా వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి

16 మంది చిట్యాల దవాఖానలో, 15 మంది మొగుళ్ళపల్లి దవాఖానలో చికిత్స పొందుతున్నారు

ఎమ్మెల్యే పర్యటనను దృష్టిలో ఉంచుకొని వ్యవహారాన్ని దాచిపెట్టిన ప్రిన్సిపాల్, వార్డెన్

పూర్వ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఫోన్‌లో వైద్యులందరితో మాట్లాడి వైద్య సేవల పర్యవేక్షణ

బిఆర్ఎస్ నాయకుల పరామర్శ - ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

ఘటనపై హాస్పిటల్ ఆవరణలో నిరసన వ్యక్తం

సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు డిమాండ్

ఘటనను కవర్ చేయడానికి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులకు పోలీసులు అరెస్ట్ - రాజకీయ ఉద్రిక్తతలు

సంఘటన విశ్లేషణ:

భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్ళపల్లి మండలంలోని కొరికిశాల గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఈ ఉదయం విద్యార్థినులకు ఇవ్వబడిన అల్పాహారంగా ఉన్న కిచిడీలో పురుగులు ఉండటంతో విద్యార్థినులలో 31 మంది అస్వస్థతకు గురయ్యారు. వీరిలో 15 మందిని మొగుళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, మరో 16 మందిని చిట్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి వంటి లక్షణాలతో బాధపడుతున్న విద్యార్థినులను మొదట హాస్టల్ లోనే ప్రాథమిక వైద్యం అందించి, అనంతరం పరిస్థితి తీవ్రత దృష్ట్యా హాస్పిటళ్లకు తరలించనట్లు తెలుస్తోంది.

పూర్వ ఎమ్మెల్యే స్పందన:

ఈ ఘటనపై స్పందించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, బాధిత విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించాల్సిందిగా డ్యూటీ డాక్టర్లతో ఫోన్‌లో మాట్లాడి సూచించారు.

ప్రభుత్వ వ్యవస్థ వైఫల్యం:

ఈ ఘటనపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. ఎమ్మెల్యే పర్యటన ఉన్న కారణంగా ఘటనను బయటకు రానీయకుండా చేసిన ప్రిన్సిపాల్, వార్డెన్ చర్యలను ఖండించారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడడాన్ని దారుణంగా అభివర్ణించారు.

“విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటి నుండి జిల్లాలో కనీసం రివ్యూ మీటింగ్ కూడా జరగకపోవడం విద్యా వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనం” అని పేర్కొన్నారు.

రాజకీయ వివాదాలు - అరెస్టులు:

ఘటనపై స్పందించిన మాజీ జడ్పీటీసీ బాధిత విద్యార్థినులను పరామర్శించేందుకు వెళ్లిన సమయంలో, కాంగ్రెస్ నాయకులు దౌర్జన్యం చేసినా, వారిని వదిలేసి, బిఆర్ఎస్ నాయకులను మాత్రమే పోలీసులు అరెస్ట్ చేయడం తగదని బీజేపీ నేతలు మండిపడ్డారు.

డిమాండ్లు:

విద్యార్థుల ఆరోగ్యాన్ని హక్కుగా తీసుకునే ఈ వ్యవస్థలో అలక్ష్యం కారణంగా నిదానంగా విష చెల్లిపోయే విధంగా వ్యవహరించిన వారిపై ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను డిమాండ్ చేశారు.

హాస్టల్ వార్డెన్, స్కూల్ ప్రిన్సిపాల్, కాంట్రాక్టర్, వంట మనుషులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రభుత్వ అనుసంధాన వ్యవస్థ, విద్యాశాఖ నిర్లక్ష్యంపై సమగ్రంగా విచారణ జరిపి నివేదిక విడుదల చేయాలని కోరారు.

నిరసనలు - ఆందోళనల ప్రతిబింబం:

చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శించిన నేతలు హాస్పిటల్ ఆవరణలో నిరసన తెలిపారు. విద్యా వ్యవస్థను వ్యాపారంగా మలుచుకుంటూ, విద్యార్థుల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తే, ప్రజలు సహించరని హెచ్చరించారు.

ఈ సంఘటన ద్వారా విద్యా సంస్థలలో సదుపాయాల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం మరోసారి బహిర్గతమైంది.

విద్యార్థుల ప్రాణాలతో ఆడుకునే వ్యవస్థపై మౌనంగా ఉండటం ప్రజాస్వామ్యంలో సమంజసమైనది కాదని ప్రజలు గమనించాల్సిన అవస

# గద్దర్ పాటలతో మహా విప్లవ ఉద్యమం

## ఆయన నాట్యంతో ప్రజా చైతన్యం ప్రజల ఆలోచనల సంధ్యారాగం

## చుంచు కుమార్‌ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు

హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 4'



గద్దర్ అంటే కేవలం ఓ గాయకుడు కాదు – గళానికి రూపం ఇచ్చిన గొంతు.
పాటకు పరిమితి లేదు, ఉద్యమానికి పదాలుగా మారిన పద్మవ్యూహం.
తెలంగాణ సంస్కృతిలో, ప్రజా పోరాట చరిత్రలో గద్దర్ గానం శాశ్వతంగా నిలిచిపోతుంది.
గద్దర్ పాటల వెనుక – కార్మికులు, రైతులు, దళితులు, యువకులు, మహిళలు, ఆదివాసీల ఆశలు, ఆవేదనలు, తిరుగుబాటులున్నాయి.
"ఊరు మనదిరా..." అంటూ ఊరెల్లా తిరిగిన గళం, తెలంగాణ స్వప్నాలకు ఊపిరి పోసింది.
అయితే, ఆయన స్వప్న తెలంగాణ – కేవలం ప్రత్యేక రాష్ట్రం కాదు.
అది వర్గ దోపిడీ లేని సమసమాజం. శ్రామిక ప్రజాస్వామ్యానికి వేదిక కావలసిన భూమి.
గద్దర్ గళం మూగబోయిన రోజు – ప్రజల హృదయాల్లో గుంపులెత్తిన ప్రతిధ్వని
2023 ఆగస్టు 6 – గద్దర్ గానం ఆగిన రోజు. కానీ అది ఓ ముగింపు కాదు.
ఆ రోజు నుంచి గద్దర్ గళం... నడిచే ప్రతి కూలీ అడుగులో, నాటే ప్రతి రైతు చేతిలో, ఎదురు నిలిచే ప్రతి యువ గళంలో పునర్జన్మ పొందింది.
"గద్దర్ పాటలు నగరాల గోడలకీ, పల్లె గుడిసెలకీ ఒకే చైతన్యం పంచాయి."
పెట్టుబడిదారుల దోపిడీపై గద్దర్ ధ్వని – శ్రామిక సమాజానికి శబ్ద బాణం
నేడు కార్పొరేట్ సామ్రాజ్యాలు భూమిని, మనుషులను, అడవులను దోచుకుంటున్నాయి.
అయితే ఈ వ్యవస్థలపై ప్రశ్నించే గళం... గద్దర్.
గద్దర్ ఎప్పటికీ బూర్జువా వ్యవస్థలో భాగం కాలేదు. ప్రభుత్వాల మెప్పు కోసం పాటల్ని రాయలేదు.
ప్రభుత్వ అవార్డులు తిరస్కరించిన గళం ఆయనది – ప్రజల గుండెల్లో నిలిచిన పదగాత్రం.
సమాజ సంధి స్థితిలో నిలిచిన గళం
జీవితాంతంలో గద్దర్ కొన్ని సందిగ్ధతలకు లోనైనా, ఆయన కమ్యునిస్టు దృక్పథాన్ని వీడలేదు.
"వర్గ పాత్ర – కుల పాత్ర" అనే సమీక్షాత్మక ప్రశ్నలు ఆయనే ముందుకు తెచ్చారు.
ఇవి నేటి యువతలో చైతన్యాన్ని రగిలించే ఆలోచనలు.
గద్దర్ జీవితం – పాటల్లో పోరాటం, పదాల్లో ప్రజల పునరుజ్జీవం
గద్దర్ పాట అంటే గళం కాదు – విప్లవ శబ్దం.
గద్దర్ జీవిత ప్రయాణం అంటే ఓ వ్యక్తిగత కథ కాదు – పీడిత ప్రజల గమ్యం.
గద్దర్ సాహిత్యం అంటే రచన కాదు – శ్రామిక ఉద్యమాలకు మార్గదర్శి జ్యోతి.
"నీ పాదం మీద పుట్టుమచ్చనై వస్తున్న చెల్లెమ్మ..."
ఈ పాటకు వచ్చిన నంది అవార్డు తిరస్కరించటం, ఆయన ప్రజా నిబద్ధతకు అద్దం పడుతుంది.
గద్దర్‌కు జోహార్లు
విప్లవ మార్గం అతడు మానలేదు – మార్గాన్నే గేయంగా మలిచాడు.
ఆయన పాటలు మూగబోయినా, ప్రజల్లో నిన్నటి కంటే బలంగా మారి వినిపిస్తున్నాయి.
విప్లవ గాయకుడు కామ్రేడ్ గద్దర్‌కు – విప్లవ జోహార్లు!

# అమీర్‌పేట్ మైత్రి వనమా..? సముద్రమా?
# ఏం వానరా బయ్. పొట్టుపొట్టు కొట్టిందిపో

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 4




హైదరాబాద్ నగరంలో సోమవారం సాయంత్రం కుండపోత వాన కురిసింది. ఈ భారీ వర్షాలకు సిటీలోని మెయిన్ రోడ్లు నదులను తలపించాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. అమీర్?పేట్ మైత్రివనం జంక్షన్ దగ్గర, మెట్రో స్టేషన్ చుట్టుముట్టూ సముద్రాన్ని తలపించింది. మోకాలి లోతు కాదు.. ఏకంగా నడుముల లోతు వరద నీరు జామ్ అయింది. అమీర్ పేట్ మెట్రో స్టేషన్ దగ్గర వరద నీళ్లు జామ్ అయిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అమీర్ పేట్ చుట్టుపక్కల ఉండే పబ్లిక్ ఈ వీడియోలను చూసి బిత్తరపోయారు. మునుపెన్నడూ లేని విధంగా ఆ స్థాయిలో వరద నీళ్లు నిలిచిపోవడంతో మైత్రివనం జంక్షన్ దగ్గర పరిస్థితి ఆగంఆగంగా ఉంది. మైత్రివనం బస్టాప్ మొత్తం వరద నీటిలో మునిగిపోవడంతో అప్పటి దాకా అక్కడున్న జనం దూకేసి ఆ బిల్డింగ్ వైపు వెళ్లారు. ఇక.. సిటీలోని ఇతర ప్రాంతాల విషయానికొస్తే.. నాంపల్లి స్టేషన్ రోడ్?లోని కామత్ హోటల్?లోకి వరద నీరు చేరింది. దీంతో.. హోటల్?లో లంచ్ చేయడానికి వెళ్లిన కస్టమర్లు అక్కడే చిక్కుకుపోయారు. వర్షం ఆగిపోయాక.. వరద ప్రభావం తగ్గాక కస్టమర్లు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిసర ప్రాంతాల్లో వర్షం దంచి కొట్టింది. భారీగా కురుస్తున్న వర్షానికి రోడ్లతో పాటు లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మోండా మార్కెట్, క్లాక్ టవర్, ఎంజీ రోడ్డు, బేగంపేట్, రసూల్ పుర, బోయిన్ పల్లి, తిరుమల గిరి, మారేడు పల్లి, అడ్డగుట్ట, మెట్టు గూడ, సీతాఫల్ మండితో పాటు తదితర ప్రాంతాల్లో భారీగా వర్షం కురిసింది. హైదరాబాద్ సిటీలో కురిసిన భారీ వర్షానికి రోడ్లు వరద కాలువలుగా మారిపోయాయి. కూకట్ పల్లి అల్విన్ కాలనీ తులసీ నగర్?లో రెండు బైక్స్ వరదలో కొట్టుకొచ్చాయి. భారీ వర్షానికి నగరంలో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12 నుంచి.. విరించి సిగ్నల్ వైపు భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. గంట పాటు అడుగు కూడా వాహనాలు కదలకపోవడంతో వాహనదారులు నరకం చూశారు. పైన వర్షం.. కింద ట్రాఫిక్ జాం.. ఇలా రెండు విధాలుగా వాహనదారులు యాతన పడ్డారు.

# విద్యార్థుల ద్రోహి సీఎం రేవంత్ రెడ్డి

## ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ తీవ్ర విమర్శలు

హన్మకొండ జిల్లా ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 4:




ముఖ్యాంశాలు :

సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులపై అన్యాయం చేస్తున్నారని తీవ్ర ఆరోపణ

రాష్ట్రంలో విద్యాశాఖకు ఇప్పటిదాకా మంత్రి నియామకం జరగకపోవడం పట్ల నిరసన

విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఏభిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా

ప్రైవేట్ యాజమాన్యాలపై అధికారుల వైఖరి నిర్లక్ష్యంగా ఉందని విమర్శ

ప్రభుత్వ విద్యా సంస్థల్లో మధ్యాహ్న భోజనం, వసతి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఆరోపణ

గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై సీఎం స్పందించకపోవడం దారుణమని విమర్శ

విద్యార్థులకు న్యాయం జరగకపోతే జిల్లావ్యాప్తంగా ఉద్యమానికి ఏభిఎస్ఎఫ్ హెచ్చరిక

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమయ్యారని, ఆయనను విద్యార్థుల ద్రోహిగా అభివర్ణిస్తూ, ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ హన్మకొండ చౌరస్తాలో నిర్వహించిన ధర్నాలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ధర్నాలో జిల్లా నుంచి అనేకమంది విద్యార్థులు పాల్గొన్నారు. వారు ప్రదర్శించిన ప్లకార్డులు, నినాదాలు విద్యా వ్యవస్థపై ప్రభుత్వం తీసుకుంటున్న అలసత్వాన్ని తీవ్రంగా ఎండగించాయి.

మంద నరేష్ వ్యాఖ్యలు – ప్రభుత్వంపై తీవ్రమైన విమర్శలు:

రాష్ట్రంలో విద్యార్థులు, తల్లిదండ్రుల ఓట్లతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ విద్యార్థులకు మాత్రం ఏ మాత్రం న్యాయం జరగడం లేదని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటిదాకా విద్యాశాఖకు మంత్రిని కూడా నియమించకపోవడం దారుణమని మండిపడ్డారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో వసతి, భోజన సదుపాయాల కొరత విద్యార్థులను తీవ్రంగా ప్రభావితం చేస్తోందన్నారు.

మధ్యాహ్న భోజనం అందించని కాలేజీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆలస్యం వల్ల విద్యార్థులు చదువులు మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు.

ప్రైవేట్ కళాశాలలు ప్రభుత్వ మద్దతు లేకుండా విద్యార్థుల నుంచి భారీ ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు.

రాష్ట్రంలోని గురుకులాల్లో భోజన నాణ్యత లేనందువల్ల విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు గురవుతున్నా సీఎం స్పందించకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు.

ప్రైవేట్ విద్యా సంస్థల ఆగడాలపై తీవ్ర ఆగ్రహం:

ప్రైవేట్ యాజమాన్యాలు ఒక్కటే అనుమతి తీసుకొని అనేక బ్రాంచులను స్థాపించి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని అన్నారు.

విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం వల్ల ఈ దుర్వినియోగానికి బలవుతున్నారు విద్యార్థులు.

ఈ దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆందోళన హెచ్చరిక:

మంద నరేష్ స్పష్టంగా హెచ్చరిస్తూ...

"విద్యాశాఖకు మంత్రి నియమించకపోతే, విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే జిల్లావ్యాప్తంగా ఏభిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ నిరసన దీక్షలు చేపడతాం" అని వెల్లడించారు.

పాల్గొన్న నాయకులు:

హర్షం, చరణ్, పోతుల విష్ణు, విజయ్, నందు, విష్ణు, పీటర్, శ్రీకాంత్, పవన్, అరవింద్, నవీన్, తరుణ్, గణేష్, వంశీ, గోవింద్, సమ్మయ్య, సూర్య, సాయి, శ్రావణి, కళ్యాణి, ప్రవళిక, జ్యోతి, భవాని తదితరులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల అవసరాల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యం, ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి లేకుండా పని చేయడంపై ప్రజల్లో పెరుగుతున్న అసహనం ఈ ధర్నా ద్వారా స్పష్టంగా వ్యక్తమైంది. విద్యార్థుల హక్కులను నిర్లక్ష్యం చేస్తే... రాజకీయ ప్రతిష్టలకు గండిపడటం ఖాయమని ఈ ఉద్యమం హెచ్చరిస్తోంది.

# భూపాలపల్లిలో బాంబుల రాజకీయాల

## ప్రజల భవిష్యత్తు దిశగా తుది అడుగుల

## ఆ చుట్టుపక్కల బొగ్గు ఖనిజ సంపద ఎంతున్నా అక్కడ మసకబారుతోంది ఎందుకో..!

భూపాలపల్లి ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 4:




బాంబులు తినే నాయకత్వం ప్రజల జీవితాల్లో బూడిదే పెడుతోందా..?

"బొగ్గు భూమిలో బంగారు భవిష్యత్తు ఉందని కలలు కంటున్న ప్రజలకు...

నాయకుల వర్గ పోరాటాలు తగులబెడుతున్నాయేంటి?" అనే ప్రశ్న, ఈ మట్టిలో రగులుతోంది.

బాంబులు తినే నేతలు – బర్రెలను తినే వ్యవస్థ – ప్రజల మీదే బలిపీఠం..?

భూపాలపల్లి నియోజకవర్గం ఇప్పుడు మూడు గ్రూపుల రాజకీయ యుద్ధ భూమిగా మారింది.

ఒకరు – తనపై తప్ప మరొకరిని చూడలేరు.

ఇంకొకరు – వేరొకరిని తొలగించాలనే పట్టుదలతో.

మరోకరు – ప్రజల్లో రగిలింపు సృష్టిస్తే గెలవగలమనే నమ్మకంతో.

ఈ ముగ్గురూ – తమ రాజకీయ ప్రయోజనాల కోసం, ప్రజల భవిష్యత్తును బాంబులతో పేల్చుతున్నారు.

"అధికారానికి పోటీ కాదు – అభివృద్ధికి పోరాటం కావాలి"

ఒక నాయకుడు – జిల్లా కేంద్రం తీసుకురావటానికి పాటుపడ్డాడు

అయితే ప్రజలు తిరస్కరించారు.

మరో నాయకుడు – ఓటముల నుంచి పాఠాలు నేర్చుకుని నడిచాడు, విజయం సాధించాడు.

ఇంకొకరు – గ్రూపు రాజకీయాల్లో చతురత ప్రదర్శిస్తున్నా, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించలేకపోతున్నారు.

విప్లవ గీతాల్లో శ్రీశ్రీ పల్లవింపులు – వేమన పదాల్లో ప్రజాస్వరం

"కలగలిపిన పాళీలు – కట్టిన పాటలివి కాదు,

కనిపించని బాంబుల మధ్య – కరిగిపోతున్న ఆశల కథలు!"

"కలుషిత మనస్సులు పాలకులయితే,

కలలే తుళ్లికాయవుతాయే!" – వేమన

గండ్ర సత్యనారాయణ రావు – ఓ మార్పు ప్రతీక

మూడు ఓటముల తరువాత నాలుగవసారి ఘనవిజయం సాధించిన గండ్ర సత్యనారాయణ రావు,

ఓటమిని ఒప్పుకున్నాడు కానీ ప్రజల నమ్మకాన్ని వదలలేదు.

ఇరవై నెలల్లో పలు అభివృద్ధి పనులతో ప్రజల గుండెల్లో నిలిచాడు.

పల్లెల్లో తాగునీటి పైపులు

వెనుకబడిన ప్రాంతాల్లో రహదారులు

ప్రభుత్వ ఆసుపత్రుల పునరుద్ధరణ

మహిళా సంఘాలతో ప్రత్యక్ష సమావేశాలు

రైతులకు మద్దతుగా శాసనసభలో గళమెత్తడం

ఇవి కేవలం పాలనా చర్యలు కాదు – ప్రజాస్వామ్య చైతన్యానికి జీవరాహిత్యాలు.

ఓటు విలువ తెలుసుకోండి – మీ భవిష్యత్తు మీ చేతుల్లో

ప్రజా నాయకుల వాగ్దానాల్ని కాకుండా – వారి చర్యల్ని నమ్మండి.

వారి స్వార్థ ప్రయోజనాలను కాదు – మీ సమూహ ప్రయోజనాలను చూసి ఓటు వేయండి.

ఓటు – భయానికి కాదు, బాధ్యతకు సంకేతం కావాలి.

"ప్రజల ఆశలు బొగ్గులా కాలిపోకూడదు,

వారి జీవితం నిప్పుల మధ్య నలగకూడదు."

"ఓటు మీ చేతిలో ఉంది – అది బాంబు కాకుండా,

భవిష్యత్తు నిర్మించే గడ్డిపరుచే చిప్పగా మారాలి."

భూపాలపల్లి ఓ నియోజకవర్గం కాదు ఓ ప్రజా ఉద్యమ యాత్ర.

అందులో మీరు పాదయాత్రికులు.

మీ నిర్ణయం ఈ మట్టికి వెలుగు తీసుకురావాలి.

భయాల బాంబులను కాదు,

భవిష్యత్తు పాటను గెలిపించండి.

# భూ బాధితులకు న్యాయం చేయాలంటూ తాసిల్దారి కి వినతి పత్రం అందజేత

## సర్వే నంబర్ 1 మరియు 376 రైతులకు పరిష్కారం చూపాలంటూ వినతి

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 4

జిన్నారం మండల కేంద్రంలో ఈరోజు సర్వేనెంబర్ 1 మరియు సర్వేనెంబర్ 376 జంగంపేట్ రైతులు వారికి న్యాయం చేయాలంటూ తాసిల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది గత ప్రభుత్వం అయంలో హెచ్ఎండిఏ వారు 180 ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించి వారికి నష్టపరిహారంగా 600 గజాల హెచ్ఎండిఏ లే అవుట్ చేసి అందజేస్తామని రైతులకు తెలిపి వారి కి కలెక్టర్ నుంచి 600 గజాల స్థలాన్ని అందజేస్తామని ప్రొసె డింగ్ పత్రాన్ని అందజేయడం జరిగింది కానీ నాలుగు సంవత్సరాలు గడిచిన ఇంతవరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుందికానీ ఇంతవరకు మాకు 600 గజాలు ఇవ్వలేదు లేదంటే మా భూములు మాకు ఇవ్వండి అంటూ రైతులు ఆందోళన దిగారు అప్పుడు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఎమ్మార్వో ఆర్టీవో హెచ్ఎండిఏ అధికారులు ఆధ్వర్యంలో పత్రాలు అందజేయడం జరిగింది కానీ ఇప్పటివరకు ప్రొసెటింగ్ ఇచ్చి పొజిషన్ చూపెట్టడానికి ఇన్ని సంవత్సరాలు గడిచిన నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు తాసిల్దార్ కి తెలియజేయడం జరిగింది. మా పొజిషన్ మాకు చూపించండి లేదా మా భూములు మాకు ఇవ్వండి అంటూ రైతులు తెలపడం జరిగిందిఈ కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ శ్రీధర్ గౌడ్ మ్యాదరి విట్టల్ బ్రహ్మం దర్



గౌడ్ శ్రీకాంత్ గౌడ్ తోట నర్సింగ్ రావు ఇది గాని మల్లేష్ యాదయ్య మ్యాదరి రమేష్ కొరబోయిన పోచయ్య యాదయ్య నిఖిల్ గౌడ్ తదితరులు పాల్గొని వినతి పత్రం అందజేయడం జరిగింది.

# అతి త్వరలో అరెస్ట్ కాబోతున్నా
# కేసీఆర్ సంచలన ప్రకటన

హైదరాబాద్ నివాస్ న్యూస్



ఆగస్టు 4 త్వరలో తనను అరెస్ట్ చేసే అవకాశం ఉందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ రోజు ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక బయటికి వచ్చిన నేపథ్యంలో కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. కొంతమంది బి ఆర్ ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చని.. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని ఈ సమావేశంలో కేసీఆర్ అన్నట్లు తెలుస్తోంది. దాదాపు ఆరు గంటలుగా బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ పై చర్చిస్తున్నారు. ఈ భేటీలో హరీష్ రావు, కేటీఆర్, జగదీష్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. అది కాళేశ్వరం కమిషన్ కాదు కాంగ్రెస్ కమిషన్ అంటూ ఫైర్ అయ్యారు. ఈ కమిషన్ రిపోర్ట్ ఊహించిందేనని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదు అన్నవాడు అజ్ఞాని అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రయోజనాలు ఏంటో తెలంగాణ ప్రజలకు వివరించాలని సూచించారు. కాళేశ్వరం రిపోర్ట్ పై కేబినెట్ లో ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దామని అన్నారు....